వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 5, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు
# ఇండ్లు ఇస్తాం...



### జర్నలిస్టులకు ఎమ్మెల్యే దొంతి హామీ

నర్సంపేట, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో అర్హత గల జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు అందిస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. పట్టణంలోని పాకాల జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటా యించాలని అలాగే ఇండ్లు నిర్మాణం చేయాలని కోరుతూ

16 పేజీల్లో



వివరాలు 2 లో..

# రేషన్.... దందా

- పక్కదారి పడుతున్న బియ్యం
- వరంగల్ టూ మహారాష్ట్ర
- యథేచ్ఛగా రవాణా
- విస్తరిస్తున్న మాఫియా

వరంగల్ క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త :

వరంగల్ జిల్లాలో బియ్యం మాఫియా విస్తరిస్తోంది. డీలర్లు, జనాల వద్ద నుంచి రేషన్ బియ్యం సేకరిస్తున్న ముఠా లారీల ద్వారా మహారాష్ట్రకు తరలించి రూ. లక్షలు గడిస్తోంది. ఈ మూఠా అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సి న అధికారులు వారి నుంచి మాముళ్ల తీసుకుని ఏమీ తెలియనట్లు వ్యవహ రిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**వరంగల్ టూ మహారాష్ట్ర**

హసన్‌పర్తి కేంద్రంగా పాత ఇనుప సామాను పేరిట 12 మందితో ముఠా ఏర్పాటు చేసిన వ్యాపారి ఎలాంటి బెదురులేకుండా రేషన్‌బియ్యం దందా నడుపుతున్నట్లు సమాచారం. వరంగల్ నుంచి మహా రాష్ట్రకు రోజుకు 2 నుంచి 3 లారీల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు తెలుస్తోంది. వరంగల్, హనుమకొండ, కాజీపేట సమీప గ్రామాలకు చెందిన రేషన్ బియ్యం సేకరిస్తున్నట్లు సమాచారం. ఆయా గ్రామాల్లో దొరికే రేషన్ బియ్యం మొత్తం తనకే విక్రయించాలని సదరు డాన్ కొనుగోలుదారులకు హుకుం జారీచేసాడట. తన మాట వినని వారిని పోలీస్ సాయంతో దారికి తెచ్చుకుంటాడట. దీంతో ఎందుకొచ్చిన గొడవలే అని కొనుగోలుదారులు గ్రామాలు తిరిగి సేకరిస్తున్న బియ్యం అతడికే విక్రయిస్తున్నట్లు సమాచారం. వివిధ వర్గాల నుంచి రేషన్ బియ్యం సేకరిస్తున్న ఈ మాఫియా ఎవరికి అనుమానం రాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన లారీల ద్వారా బియ్యం రావాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛతీష్‌గఢ్ రాష్ట్రాల నుంచి ఖమ్మం,



వివరాలు 2 లో..

## జనసంద్రంగా మారిన...
# మేడారం

- మేడారం వెళ్ళే రోడ్లన్ని ట్రాఫిక్ జామ్
- ప్రతి రోడ్డులో మూడు లైన్‌లుగా నిండిపోయిన వాహనాలు
- భక్తులకు అందని దేవతల ప్రసాదాలు, గద్దెలపై బెల్లం మాయం

మేడారం, ప్రభాతవార్త :

ఆదివారం రోజు అయినందున భక్తులతో మేడారం అంతా జనసంద్రంగా మారింది. పచ్చని చెట్లతో కళకళలాడే కీకారణ్యం మహాజాతర సందర్భంగా జనారణ్యంగా మారింది. సెలవు దినం కావడం మూలంగా పట్టణాలు, నగరాలు, పొరుగు రాష్ట్రాలు, పొరుగు ప్రాంతాల నుండి భక్తులు వాహనాలలో తరలి వచ్చారు. తాడ్వాయి మీదుగా ఆర్టీసీ బస్సులే కాకుండా ప్రైవేటు వాహనాలు భారీగా తరలి వచ్చాయి. ప్రైవేటు వాహనాలు వెళ్ళే మార్గాలు, రహదారులు అడవి మార్గాలను ఎంపిక చేయలేదు. దీంతో అందరూ ఇదే దారి గూండా వెళ్లడం మూలంగా రోడ్లన్ని భక్తుల వాహనాలతో నిండి పోయాయి. ఇక పోతే పస్ర ద్వారా నార్లా పురం, చింతల క్రాస్ రెండు భాగాల దారులు ఉన్నాయి. నార్లాపురం, కొత్తూరు మీదుగా, ఊరట్టం, కన్నెపెల్లి ప్రాంతాలలో ఉండే వాళ్ళంతా

అధికారులు పంపివేస్తున్నారు. భక్తుల రద్దీ బాగా పెరగడంతో ఈసారి పెరిగినందు వల్ల పార్కింగ్ స్థలాలు కూడా సరిపోవడం లేదు. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు పార్కింగ్ స్థలాలను పెంచారు. తాడ్వాయిలో నాలుగు ప్రదేశాలు, పస్ర నుండి నార్లాపురం మధ్యలో ఆరు ప్రదేశాలను ఏర్పాటు చేయించారు.

**-గేట్లు మూసి బయట నుండే దర్శనం**

భక్తుల రద్దీ బాగా పెరగడంతో ఆలయాల గేట్లు మూసివేశారు. దీంతో బయట నుండే భక్తులు దేవతలకు మొక్కులు

వివరాలు 2 లో..



## మండుతున్న ....
# వెల్లుల్లి ధరలు

- కిలో ఎల్లిగడ్డ 550రూ..
- -వెల్లుల్లి సామాన్య మానవుడికి అందని ద్రాక్షేనా..?
- - ఇదే తరహాలో అల్లం..
- - ప్రభుత్వం అధిక ధరలను నియంత్రించాలని మధ్యతరగతి కుటుంబాల డిమాండ్

నల్లబెల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

తల్లి చేయని ఉల్లి, వెల్లుల్లి చేస్తుందని నాటి పెద్దల మాట అదేవిధంగా సైన్స్ సైతం చెబుతుంది. ఈ తరు ణంలో గత 15 రోజుల నుండి వెల్లుల్లి (ఎల్లిగడ్డ) కిలో ధర సామాన్య మాన వునికి అంద నంత ఎత్తులో ఆకా శాన్ని అంటే



## అరచేతిలో....
2లో..
# విశ్వవిద్యాలయం



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

పరుగుల పెట్టే మానవ ప్రపంచానికి ఎప్పుడూ తొందరే. ఎంతటి విద్యావంతులు అయినా నైపుణ్యం ముఖ్యం. విద్యకు నైపుణ్యం ఉంటే కొలువుల ప్రపంచంలో సింహద్వార స్వాగతం ఖాయం. తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ

# జనసంద్రంగా మారిన మేడారం ..!

మొదటి పేజీ తరువాయి

సమర్పించుకుంటున్నారు. భక్తులు మొక్కుల కింద నిలువెత్తు బంగారం అప్పగి స్తున్నారు. చిన్న బంగారం ముద్దలు పై నుండి ఆలయాల్లోకి విసిరి వేస్తున్నారు. వాలంటీర్లు, పోలీసులు సేవ లందిస్తూ అవగాహన కల్పిస్తు న్నారు. అయి నప్పటికీ ఒక్కొక్కసారిగా భక్తుల రద్దీ పెరిగి మందకొటిగా పెరిగి గద్దెల చుట్టూ చేరు కుంటున్నారు. పోలీసుల బలగాలు భారీగా మొహరించినప్పటికి నిలువ రించలేక పోతున్నారు. కొబ్బరిముక్కలు, చిన్న బెల్లం ముద్దలు వేయసాగారు. ఊపిరి మెసల్ని విధంగా మారింది.

**-అడవి అంతా భక్తజనమే**

తాడ్వాయికి సమీపం నుండి మొదలు కొని శివరాంసాగర్ చెరువు ఆర్టీసీ వై.జంక్షన్, రెడ్డిగూడెం, పడిగాపురం ఈ ఏరియాలలో అడవి అంతా భక్తులే ఉన్నారు. రోడ్డుపైన వాహనాలు నిలుపు కుని చెట్ల కిందనే వంటవార్పు చేస్తు న్నారు. అడవిలో ఎక్కడ చూసినా భక్తులు ఆగి వంటలు చేయడం కనిపిస్తుంది. జంపన్నవాగు అవతలి వైపున, ఊరట్టం, కన్నెపెల్లి, కొత్తూరు, చింతలక్రాస్, వెంగళాపురం ఈ ఏరియాలలో సైతం రోడ్డుకు ఇరువైపులా అడవిలోని చెట్ల



కిందనే భక్తులు విడిది చేస్తున్నారు. గద్దెల వద్దకు వెళ్ళాలంటే వాహనాలు వెళ్లలేని విధంగా రోడ్లన్ని నిండుకున్నాయి. అక్కడక్కడ భారీ కేడ్లు పెట్టి పోలీసు అధికారులు వాహనాలను అడ్డుకుంటు న్నారు. కాలినడకన వచ్చే భక్తులకు వాహన దారులు అడ్డు పడుతున్నందున వాహనాలను పార్కింగ్ స్థలాలకు పంపివేస్తున్నారు. దీంతో జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసిన వేలాది మంది భక్తులు నూతన వస్త్రాల అలంకరణ చేసుకుని పసుపు, బియ్యం మొక్కులతో గద్దెల వరకు నడుచుకుంటూ వచ్చి క్యూలైన్ల ద్వారా దేవతలను దర్శించుకుంటున్నారు.

**-భక్తులకు అందని దేవతల ప్రసాదం, గద్దెలపై బెల్లం మాయం**

తాము కోరిన కోరికలకు నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించుకుంటున్నామని, భక్తులు అంటున్నారు. కానీ ఇక్కడికి వచ్చే సరికి గద్దెలపై మొక్కులు బంగారం మాత్రం తమకు ప్రసాదంగా అందడం లేదంటున్నారు. ఎండోమెంట్ అధికారులకు కూడా పలు దఫాలుగా దృష్టికి తెచ్చినా పట్టించుకోవడం లేదంటున్నారు. దుకాణ షాపుల దగ్గర కొనుగోలు చేసిన నిలువెత్తు బంగారం తలపై పెట్టుకుని గద్దెలకు చేరుకోగా గద్దెల వద్ద ఉన్న భక్తులు మొక్కులు తీర్చుకునే



సమయంలో మాయం చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. మొక్కులు సమర్పించిన భక్తులు తిరిగి గమ్యస్థానాలకు చేరుకుంటే దేవతల ప్రసాదం ఏదని, ఇంట్లోని వ్యక్తులు అడిగితే తాము తెల్లమొఖం చూపించాల్సి వస్తుందం టున్నారు. ఇప్పటికైనా అధికారులు గమనించి వాలంటీర్లను, పోలీసు బలగాలను అధిక మొత్తంలో పెంచినట్లు అయితే వారి సేవల ద్వారా సమ్మక్క, సారలమ్మ ప్రసాదం భక్తులకు అందించే అవకాశం ఉంటుంది.

# మండుతున్న వెల్లుల్లి ధరలు

మొదటి పేజీ తరువాయి

అంటే రీతిలో పెరగడంపై ఇదే తరహాలో అల్లం ధర పెరగడంపై చిన్న మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏం కొనేటట్లు లేదు. ఏం తినేటట్లు లేదు నాగులో నాగన్న...! అనే పాటను గుర్తు చేసే విధంగా నిత్యవసరంలో అత్యవసరమయ్యే పదార్థాలకు ధరలు పెరుగుతున్నాయి.. అనువనువు ఔషధ గుణాలు ఉన్న అల్లం వెల్లుల్లి ధరలు పెరగడంతో కొనలేకపోతామంటున్న సామాన్య ప్రజలు... ఒక పక్కట టమాటో, చింతకాయ, నిమ్మకాయ, మరో నెలరోజుల్లో మామిడికాయ పచ్చడి పెట్టుకునే సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో మరోపక్క వివాహాలు జరిగే సీజన్ నడుస్తున్న తరుణంలో నిత్యవసర వస్తువుల్లో ఒక్కటైనా వెల్లుల్లి(ఎల్లిగడ్డ), ఉల్లిగడ్డ, అల్లం ధర అందనంత ఎత్తుగా కేజీ దర రూ.360 నుండి రూ.550 రూపాయల వరకు పెరగడంపై అదేవిధంగా అల్లం కిలో ధర రూ. 200 నుండి రూ.300గా పెరగడంతో ఇకపై ఉల్లిగడ్డ అల్లం మీము కొనాలంటే అందని ద్రాక్షనే మా సామాన్య కుటుంబాలకు అని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితే కాని డొక్కాడని కూలీల కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి మధ్యతరగతి కుటుంబాలు రోజువారి పనులకు వెళ్లే సమయంలో భోజనంలో ఏ కూర లేకున్నా... కనీసం వెల్లిపాయ (తొక్కు) పచ్చడి, ఎల్లిపా యకారం వాడుకొని కుటుంబాన్ని వెల్లదీ స్తుంటారు. అలాంటి ఎల్లిగడ్డ అల్లంధర పెరగడంపై సర్వత్రా ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి.

**వెల్లుల్లి (ఎల్లిగడ్డ) సాగు తక్కువ కావడమే కారణమా...!**

రెండు సంవత్సరాల కాలం నుండి వ్యవసాయ శాఖతో పాటు ఉద్యానవన శాఖ వెల్లుల్లి ఎల్లిగడ్డ అల్లం, ఉల్లిగడ్డ దనియాలు, ఓమ(వాము), నల్లపోపు గింజల లాంటి పంటల సాగు చేయాలని ఇందులో ఏ పంటలోనైనా అంతర్ పంటగా, ప్రధాన పంటగా సాగు చేయాలని పదే,



పదే ప్రభుత్వం ద్వారా ప్రకటనలు చేయించడం అదేవిధంగా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పించినప్పటికి ఈ పంటల సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టకపోవడం, ఈ ధరలు పెరగానికి కారణమని పలువురు పేర్కొంటు న్నారు. మనదగ్గర ఈ పంట పండకపోవడంతో వేరే రాష్ట్రాల నుండి అధిక రవాణా ఖర్చులతో పాటు అధిక ధరలతో వెల్లుల్లి, అల్లం దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి. ఇది ధరలు పెరగడానికి సైతం కారణమవుతుంది. దీంతో ఈ సీజన్లో ఎక్కువగా అవసరమయ్యే వెల్లుల్లి(ఎల్లిగడ్డ) కిలో రూ.550 నుండి రూపాయలు 800 అయ్యే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో అల్లం సైతం కిలో రూ.400 రూపాయల వరకు అయ్యే అవకాశం ఉందని పలువురు అవాక్కు అవుతున్నారు.

మధ్య దళారీల రూపంలో కృత్రిమ కొరతే కారణమా...!

ఆయా సీజన్లలో అవసరయ్యే నిత్యవసర సరుకులను కొంత మంది మధ్యదళారీలు, మధ్యతరగతితో పాటు రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబాల అవసరాలను ఆసరాగా తీసుకొని కృత్రిమ కొరతను సృష్టించి బ్లాక్‌మార్కెట్ ద్వారా వస్తువులను నిల్వ చేసి ఎక్కువ ధరలకు విక్రయించే తంతు గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఈ మూడు నెలలు ఆయా రకాల వచ్చుళ్ల ఏర్పాటు చేసుకోవడం వివాహాలు జరిగే కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఇలా కొంత మంది మధ్య దళారీలు అవసరమయ్యే నిత్యవసర వస్తువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి అవసరాలను బట్టి రెట్టింపు ధరలతో విక్రయిస్తున్నారని అందులో భాగమే అల్లం వెల్లులు ధరల పెరుగుదల అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అల్లం వెల్లుల్లి ధరలను ప్రభుత్వం నియంత్రించాలి....

నిత్యవసర ధరలు ముఖ్యంగా అవసరమయ్యే అల్లం వెల్లుల్లి(ఎల్లిగడ్డ) రోజు రోజు సామాన్యులకు అందనంత ఎత్తు ధరలు పెరగడంతో మాలాంటి సామాన్య కుటుంబాలు కొనలేక పోతున్నామని దీనిపై ప్రభుత్వం వెంటనే దృష్టిపెట్టి అధిక ధరలను నియంత్రించాలని అదేవిధంగా సామాన్య మానవునికి అందుబాటులో ఉండేవిధంగా ధరలను నిర్ణయించి అల్లంవెల్లుల్లి, ఎల్లిగడ్డలను ప్రభుత్వం అందించాలని పలువురు కోరుతున్నారు.



# రేషన్ దందా..!

మొదటి పేజీ తరువాయి

**'కోటి' మార్క్ దందా..?**

హనుమకొండ జిల్లా ములకనూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి హసన్‌పర్తి, ములకనూరు, జనగామ జిల్లా రాజారం కేంద్రంగా బియ్యం అక్రమ వ్యాపారానికి తెరలేపాడు. తన సామాజిక వర్గానికి చెందిన సుమారు 12 మంది వ్యక్తులతో ముఠాను ఏర్పాటు చేసినట్లు తెలిస్తోంది. అధికారుల అండదండలతో యధేచ్ఛగా దందాను నిర్వహిస్తున్నాడు. పోలీసులు, సివిల్ సప్లయ్, రెవెన్యూ, ఆర్టీఏ, విజిలెన్స్ అధికారులను మచ్చిక చేసుకుని అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఒక్కో విభాగానికి నెలకు రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు ముడుపులు ముట్టజెబుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో అధికారులు సదరు వ్యక్తి వాహనాలకు బార్లా గేటు తెరుస్తూ సహకరిస్తున్నట్లు సమాచారం.

వరంగల్ జిల్లాలకు సరుకులు రవాణా చేసే లారీలను ఎంగేజ్ చేసి రేషన్‌బియ్యం మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు సమాచారం. దందాకు అడ్డుకట్ట వేయాల్సిన ఆయా శాఖలకు చెందిన అధికారులకు నెలవారీగా ముడుపులు ముట్టజెబుతున్న కారణంగా వారు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# అరచేతిలో విశ్వవిద్యాలయం

మొదటి పేజీ తరువాయి



కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ శిక్షణ మరియు స్వయం ఉపాధి అవకాశాను అందిస్తుంది. ఉచిత ఆన్లైన్ శిక్షణకు సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ వారితో కలిసి కాకతీయ గవర్నమెంట్ కళాశాల(కెడిసి) వరంగల్ నందు, శనివారం వరంగల్(హనుమకొండ) జిల్లాలో నమోదై ఉన్నా కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్ మరియు రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ రమేష్ బాబు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ గురించి మాట్లాడారు మరియు కాలేజీ ప్రిన్సిపాల్ జి.రాజారెడ్డి పాల్గొని విద్యార్థులతో సంస్థ ఉచితంగా ఇచ్చే విద్యా కోర్సులను వినియోగించుకొని మంచి భవిష్యత్తు పొందాలని విద్యార్థిని విద్యార్థులకు సూచిస్తూ ప్రసంగించారు. పరస్పరం చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కో ఆర్డినేటర్ యూ.నాగేశ్వరావు, ప్రాజెక్టు లీడ్స్ సాధిక్, జి సూరిబాబు పాల్గొని మొత్తం 200 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# గీత పనివారల సంక్షేమమే లక్ష్యం

## రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 04, (ప్రభాతవార్త)

గీత పనివారల సంక్షేమమే లక్ష్యమని రాష్ట్ర సంఘం కోఆర్డినేటర్ సెక్రటరీ బొమ్మగాని నాగభూషణం అన్నారు. వరంగల్‌లోని లైఫ్ కేర్ ఆస్పత్రిలో జిల్లా కన్వీనర్ బైరి తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపా జిల్లా కన్వీనర్ లక్ష్మి నారాయణ, గీత పనివారల సంఘం జిల్లా కన్వీనర్ తిరుపతి మాట్లాడుతూ గీత కార్మికులు అన్ని రంగాల్లో రాణించాలని, వారి సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అన్ని వృత్తుల కన్నా గీత కార్మిక వృత్తి అత్యంత ప్రమాదకరమైన వృత్తి అని, ప్రభుత్వం గీత కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్యచరణతో చేపట్టేటట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. గీత పనివారల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈనెల 15న ధర్మభిక్షం జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా ముఖ్య నాయకులు తాళ్లపల్లి ప్రకాశ్‌గౌడ్, ఇతర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ డీలర్స్‌కు డిప్లొమా కోర్సుతో సత్ఫలితాలు

**ములుగు డీఏఓ ప్రత్యేక శ్రద్ధతో రైతులకు మేలు**

**ఇప్పటి వరకు రెండు బ్యాచ్‌ల డీలర్స్ ట్రైనింగ్ పూర్తి**

**పంటలకు తెగుళ్లపై వ్యవసాయ అధికారుల సూచనకు తోడు, ఫర్టిలైజర్‌ల అవగాహనతో రైతులకు మందులు**

*ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్ డీలర్స్‌కు డిప్లొమా కోర్సు ఇన్ అగ్రికల్చర్ ఇన్ పుట్ డీలర్స్ కు ఇస్తున్న శిక్షణతో మంచి ఫలితాలు వస్తున్నాయి. ఒకప్పుడు పురుగు మందులు కావాలని ఫర్టిలైజర్ షాపులకు రైతులు వెళ్తున్న క్రమంలో వారు తమ ఇస్టాను రీతిలో తెలిసీ తెలియక పురుగు మందులు ఇచ్చే వారు. వాటిని తీసుకు వచ్చి పంటలపై వేయడం వలన కొన్ని సార్లు రోగాలు తగ్గక రైతులు నష్టపోయే పరిస్థితులు ఉండేవి. దీనిని అధిగమించేందుకు గాను ములుగు జిల్లా వ్యవసాయాధికారి ఎమ్డీ. గౌస్ హైదర్ ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ అనుమతి తీసుకొని ములుగు జిల్లాలోని ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ డీలర్స్‌కు, షాపుల నిర్వాహకులకు 40 రోజుల డిప్లొమా ట్రైనింగ్ ప్రోగ్రాం ఇచ్చేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్నారు. ఈ శిక్షణకు కావాల్సిన నిధులను ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ కంపెనీ కొంత, కొంత కేంద్ర వ్యవసాయ శాఖ భరిస్తుంది. ఈ శిక్షణకు గత సంవత్సరం ఒక బ్యాచ్ 40 మందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి వారికి పరీక్షలు నిర్వహించి



అర్హులైన వారికి డిప్లొమా సర్టిఫికేట్ ఇచ్చారు. 40 రోజులు 40 టాపిక్స్‌లో బోధన చేయడంతో పాటు 6 నుండి 8 వరకు ఫీల్ట్ విజిట్స్ చేస్తున్నారు. అంతటితో ఆగక ఈ సంవత్సరం సైతం జిల్లాలోని మరో 40 మంది ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్ నిర్వహకులు, డీలర్స్‌ను ఎంపిక చేసి వారికి అగ్రికల్చర్ పై శిక్షణ ఇస్తున్నారు. ఈ డిప్లొమా కోర్సు నిర్వహణకు ఒక ఫెసిలిటేటర్‌ను నియ మించి ఆయన ఆధ్వ ర్యంలో శిక్షణ కార్యక్రమం జరుగుతంది. దీనికి గాను ములుగు జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి ఆదివారం సుశిక్షితులైన సీనియర్ వ్యవ సాయా ధికారులు, వ్యవసాయ సైంటిస్టులతో శిక్షణ ఇస్తున్నారు.



రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్న ఎంఏఓ సైంటిస్టులతో ఫీల్డు విజిట్‌లు చేయిస్తున్న అధికారులు

ములుగు జిల్లా వ్యవసాయా ధికారి పర్య వేక్షణలో ములుగు మండల వ్యవసాయాధికారి సంతోష్ ఏఈఓ లతో



కలిసి రైతుల ఫీల్డ్ విజిట్‌లు చేస్తూ తగిన సలహాలు సూచనలు ఇస్తున్నారు. దీనితో రైతులు పంటలను తెగుళ్ల బారి నుండి కాపాడు కుంటూ అధిక దిగుబడులు పొందు తున్నారు. ఇటీవల ములుగు మండలంలోని రామచంద్రా పూర్, కొడిశల కుంట, మల్లంపల్లి, భూపాల్ నగర్, వెంక టేశ్వర్లు, గుర్తూరు తండ తదితర గ్రామాలలో రైతులు సాగు చేసే పంట లను జిల్లా కేంద్రం నుండి వ్యవసాయ సైంటిస్టులను తీసుకు వచ్చి సంద ర్శనలు చేయించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.

## మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

*గార్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:*



బార్య,భర్తల మద్య కలహాలతో భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో శనివారం జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి చిన్నకిష్టాపురం పంచాయితీ మంగలి తండా ఎస్టి కాలనీకి చెందిన పూణేం రాజ్‌కుమార్(28) గత కొన్నాళ్ళ నుండి బార్య, భర్తల మద్య గొడవలు జరుగుతుండటంతో మనస్పర్ధలు ఏర్పడి మనస్థాపానికి గురై శనివారం రాత్రి ఇంట్లో ఎవరిలేని సమయంలో భార్య చీరతో ఉరిపెట్టుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తల్లి పూనెం సంతోషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*



భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని పలు కుటుం బాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయ ణరావు పరా మర్శించారు. జంగేడుకు చెందిన కూనమల్ల రాజేష్ తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే, పార్టీ సీనియర్ నాయకులు సుంకు రాజయ్య కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పి మెరుగైన వైద్యం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీను, బౌతు విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# అసంపూర్తిగా ఉన్న కల్వర్టు పనులు

**యేళ్లు గడుస్తున్నా పూర్తి కాని వైనం**

**అధికారుల నిర్లక్ష్యమంటున్న మాజీ సర్పంచ్**

*గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

ప్రజా ప్రయోజనాల కొరకు చేపట్టిన పనులు వాటి భాధ్యత తీసుకున్న వారితో పాటు ఆ పనులను పూర్తి చేయించాల్సిన సంబంధింత అధికారుల నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా ఉండిపోతున్నాయి. యేళ్లు గడుస్తున్నా పనులు పూర్తి కాని పరిస్థితిలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తీరు అక్కడ నెలకొని ఉన్న ఉదాసీనతకు ఉదాహరణగా చెప్పవచ్చు. కేవలం ఇంజనీరింగ్ అధికారుల పట్టింపులేని ధోరణి కారణంగానే పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని ఆ గ్రామ సర్పంచ్‌గా భాధ్యతలు నిర్వహించిన వ్యక్తే ఆరోపిస్తున్నాడంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇది గూడూరు మండలంలోని బొద్దుగొండ శివారు మల్లన్నగూడెం ప్రాంతానికి సంభధించిన విషయం. బొద్దుగొండ సమీపంలో జాతీయ రహదారి నుండి మల్లన్నగూడెం గ్రామానికి వెళ్లే రహదారిపై రెండేళ్ల క్రితం చేపట్టిన పనులు నత్త నడకన నడవడమే కాకుండా ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి. మల్లన్నగూడెం శివారులోని చౌటకుంట చెరువు అలుగు నీరు పోయే చోట కాలువ మీద గతంలో ఉన్న లోలెవల్ కాజ్‌వే శిథిలం కాగా రెండేళ్ల క్రితం ఎంఆర్ఆర్ నిధులతో కొత్తగా పైపు కల్వర్టు మంజూరు చేసారు. పనుల భాధ్యత చేపట్టిన కాంట్రాక్టర్ కల్వర్టు పనులు వేగంగా చేయని పరిస్థితిలో మధ్యలో కొన్ని నెలల పాటు పనులు నిలిచిపోయాయి. దీనిపై గత సంవత్సరం జూలై 26న 'ఇంత నిర్లక్ష్యమా!' అన్న శీర్షికన 'వార్త' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిని స్పందించిన అప్పటి గ్రామ సర్పంచ్‌తో పాటు ఎమ్మెల్యే, జిల్లా అధికారులు నిలిచిపోయిన పనులు వెంటనే పూర్తి చేయాలని పలు సమీక్షా సమావేశాల్లో ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత కొంతమేర పనులు కొనసాగినప్పటికీ ఇంకా కల్వర్టు పనులు అసంపూర్తిగానే ఉండిపోయాయి. పైపులు వేసిన కాంట్రాక్టర్ వాటిపైన కనీసం గ్రావెల్ లెవలింగ్ కూడా చేయలేదు. అయితే కల్వర్టుపై సిసి నిర్మించి రోడ్డు కనెక్టివిటీ ఇవ్వాల్సి ఉందని, ఈ పనులపై తీవ్ర అశ్రద్ధ కొనసాగుతున్నదని బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అప్పట్లో ఈ పనుల గురించి ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ స్పందన లేకుండా పోయిందని, ఇప్పటికైనా వెంటనే అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలని లక్ష్మణ్‌రావుతో పాటు మల్లన్నగూడెం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.







## ఈ కల్వర్టుకు నాలా ఏదీ?

**-కబ్జా కోరల్లో నాలాలు!**

**-టిడిపి,బిఆర్ఎస్ పాలనలో నిర్మాణాలు**

*పరకాల-ప్రభాతవార్త:*



పరకాల పురపాలక సంఘం పరిధిలోని దామెర చెరువు తూము నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ప్రధా నంగా టిడిపి, బిఆర్ఎస్ పాలనలోనే నాలాలపై అక్రమ నిర్మాణాలు జరిగా యనే ఆరోపణలు కోకోల్లలు,ప్రత్యేక్ష సాక్ష్యంగా కల్వర్టు కన బడుతున్నా దానికి సంబంధించిన నాలా మాత్రం అదృశ్యమై పోయింది. తొలుత దామెర చెరువుకు ఐదు తూములు ఉండేవి.అందులో మొదటి తూము నాలా సిఎస్ఐ రూటుగా మారిపోయింది.మిగతా ప్రాంతంలో ఆ నాలాపై గృహ నిర్మాణాలు జరిగాయనీ పూర్వీకులు చెబుతున్నారు.అలాగే మిగతా నాలుగు తూములు నాలాలు సైతం ఏనాడో కబ్జాకు గురి కావడం గమనార్హం.ప్రస్తుతం కల్వర్టు సాక్ష్యంగా నిలిచిన నాలా ఇటీవల కబ్జాకు గురికావడం గమనార్హం.

**నాలాలపై అక్రమ నిర్మాణాలపై ఎమ్మెల్యే కన్నెర్ర..!**

పురపాలక సంఘం పరిధిలోని పలు వీధులలో పాదయాత్ర చేసి శుక్ర వారం ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాలకుల పట్ల కన్నెర్ర చేశారని స్థానికులు తెలిపారు.నాలాలకు సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించినట్లు సమాచారం.శ్రీనివాస కాలనీ, మమతా నగర్ ప్రాంతాలలో రహదారులు,డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దే చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.గత ఇరవై సంవత్సరాలు రెండు లోతట్టు ప్రాంతాలు వరద ముంపుకు గురవుతున్న సందర్శనలకే తప్ప పరిష్కార చర్య లకు ఒక్క కమిషనర్, కౌన్సిలర్ కూడా చర్యలు తీసు కోలేదని ఆరోపణలు ఇప్పటికే బోలేడు ఉన్నాయి.

## కూస ప్రభాకర్‌ను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీసెల్ కోఆర్డినేటర్

*పరకాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*



పరకాల నియోజక వర్గం నడికూడ మండ లం రామకృష్ణా పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూస ప్రభాకర్ తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకొని ఆదివారం కూస ప్రభాకర్ కుటుంబ సభ్యులను సెయింట్ పాల్స్ పాఠశాల అధినేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ వరంగల్ పార్లమెంట్ ఎంపి ఆస్పరెంట్ ఆనంద్‌కుమార్ పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కార్యకర్తలను, నాయకులను ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

*ఇనుగుర్తి,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*



మండలం లోని చిన్నముప్పారం గ్రామా నికి చెందిన కాలేరు ఆరాధ్య ఆకాల మరణం చెందిన విషయం తెలుసు కున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ భౌతికాయాన్ని సంద ర్శించి,పూల మాలమాలు వేసి నివాళ్ళర్పించి, కుటుంబానికి అండగా ఉంటా మని భరోసా కల్పించారు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్,సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,జిల్లా ప్రచార కోఆర్డీనేటర్ బైరు అశోక్,గ్రామపార్టీ అధ్యక్షులు కామినేని సురేష్, ఎంపి టీసి కదిరే జగన్,కాలేరు శివాజీ,గుజ్జునూరి బాబురావు,పిట్టల నరేష్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

**-ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ప్రధాన కార్యదర్శి**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఆర్టీసీ కార్మికులు తమ కోరుకున్న విధంగా కార్మిక వ్యతిరేక ప్రభుత్వం గద్దె దిగి కార్మిక సంక్షేమమే తమ విధానమని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రభుత్వం అధికారులు రావడం పట్ల ఆర్టీసీ కార్మికులు సంతోషంగా ఉన్నారని, ఆర్టీసీ కార్మికుల సంతోషాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ఉప ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, లింగమూర్తిలు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కార్మికులను కలుసుకుందాం, సమస్యలు తెలుసుకుందాం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం డిపోకు విచ్చేసిన వీరాంజనేయులు, లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరర్లులకు ఖమ్మండి డిపో ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ తరపున యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన విధానాన్ని, పరిష్కరించాలని డిమాండ్ చేసిన విధానాన్ని కార్మికులకు వీరాంజనేయులు, లింగమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టీసీ ఉద్యోగుల నుంచి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీకరించారు. మీ నుండి సేకరించిన సమస్యలు అన్నింటిని ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని నాయకులు ఖమ్మం డిపో ఉద్యోగులకు తెలియజేశారు. భారత రవాణారంగాన్ని నిర్వీర్యం చేసి మొత్తం రవాణారంగ కార్మికలును ఇబ్బందులకు గురిచేసే కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు ఫిబ్రవరి 16వ తేదీన జరుగనున్న దేశవ్యాప్త సమ్మెలో ఆర్టీసీ కార్మికులు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంబాబు, పిట్టల సుధాకర్, ఖమ్మం డిపో అధ్యక్ష, కార్యదర్శులు పగిళ్లపల్లి నర్సింహారావు, గుగ్గిళ్ళ రోశయ్య, రీజియన్, డిపో కమిటీల నాయకులు గుండు మాధవరావు, డి.సరిత, మాధవి, గుర్రం రామారావు, బుగ్గవీటి లింగమూర్తి, మీసాల రవి, ఆర్.వి.కుమార్, రామలక్ష్మి, ఎస్.రాములు, వెంకటేష్, కందికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణా కాపుల్లో రాజకీయ చైతన్యం రావాలి

**- గ్రామ స్థాయినుండి సంఘ పటిష్టతకు కృషి**
**- ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం**
**- నూతన 2024 డైరీ ఆవిష్కరణ**
**- రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ పిలుపు**

**ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 04 :**
తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా కాపుల్లో రాజకీయ చైతన్యం రావాలని తద్వారా వారి తోడ్పాటుకు ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని రాష్ట్ర మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లా నూతన సంవత్సరం 2024 డైరీ ఆవిష్కరణ నగరంలోని యంబి గార్డెన్స్ నందు జరిగింది. అనంతరం జరిగిన సభకు జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాల శ్రీనివాస్ ప్రసంగిస్తూ మున్నూరు కాపుల ఐక్యతకు ప్రతిఒక్కరూ తారతమ్య భేధం లేకుండా చేయి చేయి కలిపి ముందుకు సాగాలని వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 83 శాఖల్లోని విశ్రాంత, సర్వీసులో ఉన్న ఉద్యోగులందరూ అండగా వుంటామన్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో 33 జిల్లాల్లో ఏ సంఘానికి లేనటువంటి ఉద్యోగుల సంఘం ఒక్క మున్నూరుకాపు కుటుంబ సభ్యులకు మాత్రమే ఏర్పాటుచేయడం ద్వారా మంచి పేరు ప్రతిష్టలు గుర్తింపు రావడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లాలోని కాపులు ఎంతో చైతన్యవంతులని వారి ప్రేరణ ఇతర జిల్లాల వారు అనుసరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి డైరీలను ఆవిష్కరింపచేశారు. చిన్నారి గోపిశెట్టి రుక్మిణిసాయిశ్రీ ప్రదర్శించిన నృత్యాలను ఆకట్టుకున్నాయి. ఈ సభలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర ,జిల్లా నాయకులు ఏనుగుల సత్యనారాయణ పటేల్,ఇత్యాల వెంకటకృష్ణ, ధనుకుడ శ్రీనివాస పటేల్, తోకల సుధారాణి పటేల్, నిర్మల సూరిబాబు, కర్నాటి సోమయ్య, రాకం శ్యాంబాబు,రామన అచ్యుతరావు, ఎన్‌వివిఎన్ మురళి, కనపర్తి కోటేశ్వరరావు, పగడాల వెంకటఅప్పారావు, రుద్ర వెంకటనారాయణ, కూతురు కృష్ణమూర్తి, పసుపులేటి యుగంధర్, వాకా చంద్రశేఖర్, పగడాల రాంప్రసాద్, రాజోలు శ్రీశైలం, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, కొండూరి శ్రీనివాసరావు, రంగ నాగేశ్వరరావు, సంకినేని ప్రమోద్, శ్రీరాం నవీన్‌కుమార్, వలిశెట్టి వెంకటనర్సయ్య, మేకల రమేష్, తూము రాంబాబు, రాజోలు ఉపేందర్, దాస్యం ప్రవీణ్‌కుమార్, కురసాల కృష్ణప్రసాద్, ఇనుగంటి ప్రవీణ్, మేకల గోపాలకృష్ణ, పిఎన్ రావు, కనకం రామకృష్ణ, జి. నరేష్, రాష్ట్ర మున్నూరు కాపుసంఘం ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టి రంగారావు, ఆర్‌జెసి సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ, నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధులు మేకల లక్ష్మీభవాని, సంకల ఉష, జయమ్మ, ఝున్సీ, మల్లేశ్వరి, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ సినిమాను ఉచితంగా వీక్షించిన చిన్నారులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు హనుమాన్ సినిమాను ఉచితంగా వీక్షించారు. అమెరికాలో నివాసం ఉంటున్న ప్రియాంక దంపతులు తలసేమియా చిన్నారుల్లో మానసిక ఉల్లాసాన్ని, ధైర్యాన్ని నింపేందుకు హనుమాన్ సినిమా ఉచితంగా చూపిస్తామని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులకు తెలిపారు. దీంతో చిన్నారులను ఆదివారం నగరంలోని ఓ థియేటర్‌లో హనుమాన్ సినిమాకు తీసుకెళ్లి చూపించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు పి.అనిత, పి.రవిచందర్‌లు మాట్లాడుతూ.. తమ తలసేమియా చిన్నారులను ఆదుకునేందుకు సాయం చేయడంతో పాటు వారిలో మానసిక ఉల్లాసాన్ని నింపేందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. దాతల సహకారంతో తమ చిన్నారులు ఏ లోటు లేకుండా జీవిస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ డి.నారాయణమూర్తి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా సీపీ ప్రజా నేతల పట్ల కక్ష ధోరణిని ఖండించండి




**-సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా అఖిలభారత మహాసభ సందర్భంగా గోడ రాతల సందర్భంగా జరిగిన చిన్న ఘర్షణను ఆసరా చేసుకుని ఖమ్మం జిల్లా పోలీసులు, ముఖ్యంగా సీపీ సునీల్ దత్ ఆవేశంతో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఆవుల అశోక్, సి.వై.పుల్లయ్య, జి.అశోక్, తిమ్మిడి హనుమంతరావు, నునావత్ శ్రీను, గడ్డం లక్ష్మయ్యలపై కేసు బనాయించి జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఖమ్మం జిల్లా సిపి నాయకులను రౌడీషీటర్లు అని, నేర ప్రవృత్తి గలవరాని ప్రకటించడం హేమమైన పద్ధతి అని, మా నాయకులు నేర ప్రవృత్తితో వ్యవహరించారా సీపీ వివరిస్తారా, విచ్చలిడిగా గంజాయి అమ్మే వాళ్లని, భూ అక్రమాలు చేసి దందాలు చేసే వారని, పంపించే వారిని మీ పోలీసులు కొద్ది మంది అండగా నిలబడుతున్నారని, ప్రజలకు అండగా ప్రజా సమస్యల కోసం నిలబడే వారు ఎలా రౌడీలు అవుతారని ప్రశ్నించారు. సిపి వైఖరిని నిరసిస్తూ, అక్రమ కేసులను ఎత్తివేయాలని సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ ప్రెస్‌మీట్‌లో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకునపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, బందెల వెంకయ్య, కే.అర్జున్‌రావు, ఝాన్సీ, మంగతాయి, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తేజానికి 50కిలోల అటుకుల విరాళం

**రాయికల్, ప్రభాతవార్త**
మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వాహణ సందర్భంగా వారికి ఉత్తేజం అల్పాహారానికై అదే గ్రామానికి చెందిన ప్రస్తుతం జగిత్యాలలో ఉంటున్న పూర్వ విద్యార్థి శ్రీగద్దె గంగాధర్ మొదటి విడుతగా 30కిలోల అటుకులకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామియాదవ్‌కు విరాళంగా అందజేసి, మరో 20కిలో అటుకులు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు శ్రీగద్దె గంగాధర్, ప్రోత్సహించిన పాఠశాల హిందీ పండిత్ వేల్పుల స్వామియాదవ్ అభినందించారు.



# తుమ్మల యుగంధర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలోని 30వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు అర్వపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లీ బాబు యాదవ్ చేతుల మీదుగా తుమ్మల యుగంధర్ జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరుణగిరి జ్యోతి నివాస్ ప్రాంగణంలోని అనాథ పిల్లలు, దివ్యాంగులు, మూగవారు సమక్షంలో కేక్ కట్ చేసి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీను, కీత శ్రీనివాస్, పోనేబోయిన సాయి, ధారావత్ శివకుమార్, భూక్యా నాగేంద్రబాబు, మేకల మహేష్, గుగులోతు రవి, మల్లికార్జున్, కమలా, వేణు, గౌతమ్, పత్తిపాక వంశీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రెండు ఎంపి సీట్లను గెలిపించుకోవాలి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

## -రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి 2 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భరీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు హనుమకొండ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ చేసినారు. వరంగల్ పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరల అధ్యక్షతన వహించగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునిత రావు, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అవకాశం కల్పిస్తున్నామని గొప్పలు చెబుతూ నిరంతరం మహిళలపై వేధింపులు జరుగుతున్నాయన్నారు. యుద్ద ప్రాతిపాదికన జిల్లా కమిటీలు బ్లాక్ అధ్యక్షులు మండల కమిటీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు తమ కమిటీలను పూర్తి స్థాయిలో నియమించి క్షేత్ర స్థాయిలో మహిళా కాంగ్రెస్ భలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు మహిళా అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, జయశంకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఆదితస్వప్న, పిసిసి జనరల్ సౌజన్య, ఇంచార్జి ఎద్ది సరిత, సెక్రటరి సుగుణతో పాటు పార్లమెంట్ పరిధిలోని ఆయా జిల్లాలకు చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు, జిల్లా కమిటీ సభ్యురాళ్లు,మండల అధ్యక్షురాల్లు , పట్టణ అధ్యక్షురాల్లు, వార్డు అధ్యక్షురాళ్లతో పాటు తదితరులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్‌కే జన్మదిన వేడుకలు

పరకాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: పరకాల పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దళితబంధు కోఆర్డినేటర్ సోద రామకృష్ణ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఒంటేరు సారయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ సోద రామకృష్ణ ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పరకాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏకు రాజు, బిఆర్ఎస్ నాయకులు పసుల రమేష్, చందుపట్ల సాయి, తిరుపతిరెడ్డి, తెలంగాణ కుమార్, బొచ్చు జెమిని, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ రైల్వే జోన్ పరిధిలో రెండు రోజులు నీటి సరఫరా బంద్

## -ఎల్ఎండి కరీంనగర్ పంప్ హౌస్ వద్ద కొనసాగుతున్న నిర్వహణ మరమ్మత్తులు

ప్రభాతవార్త-కరీమాబాద్: లోయర్ మానేర్ డ్యామ్(ఎల్ఎండి) కరీంనగర్ పంప్ హౌస్ నిర్వహణ మరమ్మత్తులు కొనసాగుతున్న దృష్ట్యా ఎల్ఎండి నుండి ధర్మసాగర్ 60 ఎంఎల్‌డి రెజర్వాయర్‌కు వచ్చే రా వాటర్ సరఫరా నిలుపుదల చేయడం కారణంగా వరంగల్ అండర్ రైల్వే జోన్ ప్రాంతాలలో ఫిబ్రవరి 5,6 తేదీల్లో(సోమవారం, మంగళవారం) రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని బల్దియా ఎస్.ఈ.ప్రవీణ్ చంద్ర నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా బల్దియా అండర్ రైల్వే జోన్ పరిధిలోని కరీమాబాద్, శివనగర్, రంగసాయిపేట, శంభునిపేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లికుంట, శాకరాశికుంట, ఎస్ఆర్ఆర్.తోట, ఏకశిలా నగర్, కాశీకుంట, ఖిలావరంగల్, ధూపకుంట, వసంతపురం, స్తంభం పల్లి, నక్కలపల్లి, లక్ష్మీపురం, బట్టుపల్లి, కడిపికొండ, రాంపూర్, మడికొండ, దేవన్నపేట ప్రాంతాలలో రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని,కావున ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్.ఈ.విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

పర్వతగిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కల్లెడ మాజీ సర్పంచ్ దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కల్లెడ బిఆర్ఎస్ పార్టీ క్యాంపు ఆఫీసులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జంగిలి బాబు, చింతనెక్కొండ మాజీ ఎంపీటీసీ దబ్బేట యాలాద్రి, ఏనుగల్లు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, బిఆర్ఎస్ పార్టీ దౌలత్ నగర్ యూత్ అధ్యక్షులు బర్ల రాజశేఖర్, బొట్ల భాస్కర్, పసుల శ్రీనివాస్, కందికట్ల ప్రవీణ్, బర్ల హరీష్, దాసరి సారయ్య, దాసరి రాజు, బొట్ల సిద్ధు, మేడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బేస్ క్యాంపు ఫారెస్ట్ వాచర్లు విధులనుండి తొలగింపు

అశ్వాపురం,ఫిబ్రవరి04,ప్రభాతవార్త: మండల పరిధిలోని వెంకటా పురం పంచాయతీ సమీపంలోని పాలవాగు వద్ద చెట్లు నరికిన ఆరోపణలపై విచారణ నిర్వహించిన యానంబైలు రేంజర్ జీహెచ్ శ్రీనివాస్ బేస్ క్యాంప్ వాచర్ బడేసాహెబ్ మరియు 14హాబిటేషన్ ప్లాంటేషన్ వాచర్‌ను విధుల నుండి తొలగించారు. ఆదివారం ఆయన చెట్లు నరికిన ప్రాంతాన్ని ఫారెస్ట్

# బహిరంగ సభగా మారిన ఆర్టీసి టిఎంయు రాష్ట్ర ప్రతినిధుల సభ

## -టీఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాభి లక్ష్మయ్య

ప్రభాతవార్త- బాలసముద్రం:



హైదరాబాద్‌లోని హిమగిరి పంక్షన్ హాల్‌లో ఎల్బీనగర్‌లో జరిగిన సమావేశం బహిరంగ సభగా మారిందని టిఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాభిరామయ్య అన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి వేలాధిగా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసి కార్మిక సోదరి సోదరీమణులకు రాష్ట్ర కమిటీ తరుపున పట్టాబి రామయ్య హృదయ్యపూర్వక దన్యవాదాలు తెలియజేశారు. ఒక వరంగల్ రీజన్ నుంచి 9 డిపోల నుండి సుమారు 400 మంది సభకు వచ్చినట్లు ఆయన ప్రభాతవార్తకు తెలియజేశారు. రాష్ట్రం నలు మూలల నుండి సుమారు 3వేలకు పై చిలుకు కార్మికులు హాజరైనట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో కార్మికులు హర్షద్వానాలు మధ్య ప్రధాన కార్యదర్శిగా అశ్వద్దామరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో కార్మిక బందు తెలంగాణ జాతిపిత ప్రొఫేసర్ ఆచర్య కోదండరాం వారి విలువైన సమయాన్ని ఇచ్చి కార్మికులకు భరోసానిస్తూ ప్రసంగించినదుకు వారికి కూడా రాష్ట్ర కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు అంటూ పట్టాబి లక్ష్మయ్య ప్రభాతవార్తకు తెలియజేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికి సభ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్దామరెడ్డికి ప్రభుత్వంతో చర్చలు జరిపి మా సమస్యలు పరిష్కరిస్తామన్న కోదండరామ్‌కి రాష్ట్ర కమిటీ తరుపున రాష్ట్ర కార్మిక వర్గం తరుపున విప్లవాభివందనాలు తెలియజేస్తున్నట్లు తెలియజేశారు.

# వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి: హన్మకొండ సుబేదారిలో ఆదివారం ఆఫీసర్స్ క్లబ్‌కు జరిగిన ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# కేఎల్ఎన్ రెడ్డి కాలనీ డెవలప్మెంట్ సేవా సొసైటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాయినికి సన్మానం

ప్రభాతవార్త- సుబేదారి:



హన్మకొండ 51వ డివిజన్లో కేఎల్ఎన్ రెడ్డి కాలనీ ఆర్‌కే రెసిడెన్సిలో కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ డెవలప్మెంట్ సేవా సొసైటి అధ్యక్షుడు జీ.వీరారెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ డెవలప్మెంట్ సేవా సొసైటి పలు సమస్యలను వివరించగా నాయిని రాజేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాలనీ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం డాక్టర్ విద్యాగౌతమ్, డాక్టర్ వైష్ణవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ డెవలప్మెంట్ సేవా సొసైటి అధ్యక్షులు జీ.వీరారెడ్డి, జి.సత్యనారాయణ, జి.మాధవరెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, సిహెచ్ మధుసూదన్, డివిజన్ అధ్యక్షులు కొండా నాగరాజు, రాజ్‌గోపాల్, కుందూరు జయశ్రీ, జి.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియన్ బాలబాలికల జట్టు ఎంపిక

ప్రభాతవార్త- సుబేదారి: హన్మకొండ జెఎన్ఎస్ గ్రౌండ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్‌బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక ప్రక్రియలో అత్యధిక సంఖ్యలో బాలబాలికలు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలను వరంగల్ జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఈ జట్లు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి బి.వీరన్న, ప్రసాద్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, కాశిబుగ్గ రవి, అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో బాలకుమార స్వామి జాతర

## డా. అప్పయ్య ఆధ్వర్యంలో సమావేశం
## మార్చి 6వ తేదీ నుండి 8 వరకు జాతర
## పుస్తక రూపంలో బాలకుమారస్వామి చరిత్ర



ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ఆదివాసీ సాంప్రదాయ సంస్కృతిలో భాగంగా ప్రతి ఏటా సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ములుగు మండలంలోని అంకన్నగూడెం గ్రామంలో బాలగుముడు అలియాస్ బాల కుమార స్వామి జాతరను గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 2024 లో కూడా జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఆదివారం డా. అప్పయ్య అధ్యక్షతన గ్రామస్థులు సమావేశమయ్యారు. జాతరను విజయవంతం చేసేందుకు పూజారులు, వాటాదారులతో కలిసి నిర్వహించే తీరును సమావేశంలో ప్రముఖంగా చర్చించారు. అలాగే బాల కుమార స్వామి చరిత్రను పుస్తక రూపంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆదివాసీ సమాజానికి తెలియపరిచేందుకు శ్రీ మహిపతి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజికల్ ఇండిజినెస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు పాల్గొని ఆదివాసీ ఇలవేల్పుల గురించి మరీ ముఖ్యంగా బాల కుమార స్వామి చరిత్ర వివరించడం జరిగింది. గ్రామ పెద్దల సమక్షంలో పూజారులు, వడ్డెలు కలిసి మార్చి 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు బాల కుమార స్వామి పండుగ నిర్వహించేందుకు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డెలు అల్లం సాంబయ్య, కర్ర బొడ్డె, యాప బుచ్చి రాములు, నిగమని కోటం బాలయ్య, శోభన్‌లు, కోటం సారయ్య, కోటం బాలయ్య, కొట్టం కన్నయ్య, కొట్టం సమ్మయ్య, మాజీ సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ సరస్వతి, కృష్ణయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు గురుపూజోత్సవం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యనేర్పిన గురువులు, విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకాగా, సమావేశానికి రిటైర్డు ఉపాద ్యాయులు కెఎస్ రావు సభాద ్యక్షులుగా వ్యవహరించ ారు. మొద టిగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతిదేవి విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్ల తరువాత బాల్య మిత్రులందరూ ఒకే వేధికపై కల వడం, ఒకే బడిలో చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను, అల్లరి శ్రేష్టలను నెమరవేసుకొని ఆత్మీయ పలకరింపులతో ఉత్సాహంగా గడిపారు.





అనంతరం విద్య నేర్పిన గురువులకు చిరు సత్కారంగా పూల మాలలు వేసి శాలువాలు కప్పి మెమొంటోలు, బుకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ వారి వారి జీవన స్థితి గతులను, వారు ఏ ఏ రంగాల్లో స్థిరపడిన వివరాలను వేధికపై వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన డా. వర ప్రసాద్, డా. భిక్షపతి రావులు మాట్లాడుతూ గురువుల స్థానం బ్రహ్మ స్థానం అని అది ఎవరూ మరిచిపోలేరని వారు అన్నారు. ఈ పాఠశాలలో విద్యనభ్య సించిన వారు ఎంతో ఉన్నత స్థానాల్లో నిలిచారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా విద్యార్థులు జీవితంలో స్థిరపడి ఉన్నత స్థానాల్లో ఉన్నామని చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. ఈ రోజు మేము మీతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఉ పాధ్యాయులు పలు సమస్యలను నా దృష్టికి తీసుకొచ్చారని, పాఠశాల అభివృద్ధికి రూ. 10 లక్షల నిధులు ప్రభుత్వం నుండి అందేలా కృషి చేస్తానని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి కాకులమర్రి ప్రధీప్ కుమార్ పాఠశాలకు మైక్ సెట్ ఊపర్‌ను బహుమతిగా అ ందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు తహసీల్దార్ నూతి భాగ్య, ఉపాధ్యాయులు కిషనర్‌రావు, నర్సింహారావు, రాజశేఖర్, వర లక్ష్మీ, చంద్ర మౌళి, సుధాకర్, వేణుగోపాల్, దశతరథం మరియు పాఠశాల ప్రస్తుత ప్రధా నోపాద ్యాయులు సాంబ శివరావు, పూర్వ విద్యార్థులు ఇర్సవడ్ల భిక్షప తి ,కూనూరు అశోక్‌గౌడ్, ప్రేమ్, గోరంట్ల సత్యం, బ్రహ్మానంద చారి, శ్రీనివాసరాజు, కిషోర్, రాంమ్మూర్తి, శ్రీనివాస్, బాలరాజు, సత్య గ్రహచారి, సురేష్, ఆరీఫ్, రాజేందర్, రాజు, హామద్. శిరీష, లక్ష్మీ, కృష్ణ కుమారి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి గ్రామస్థుల అండ

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం చక్రవర్తి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ఆనం దపూర్ గ్రామంలో గ్రామస్థులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య సమ్మయ్య గత పది రోజుల క్రితం మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక చేయూతనందించాలనే లక్ష్యంతో గ్రామస్తులు అంతా ఏకమయ్యారు. ప్రతి ఒక్కరు ఎవరికీ తోచినంతా వారు ఆర్థిక విరాళం అందించగా మొత్తం రూ. 21,500 లు జమయ్యాయి. ఈ మొత్తాన్ని మృతుడు సమ్మయ్య కుమారుడు సిద్దుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరు పాల్గొన్నారు.



# కెవిపిఎస్ డైరీని అవిష్కరించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: చట్టంలోని పలు విషయాలు తెలిసే విధంగా డైరీని ముద్రించడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారె డ్డి(బిఎల్ అర్) అన్నారు. అదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెవిపి ఎస్ డైరీని రాష్ట్ర కమిటి సభ్యులు పరుశురాములుతో కలిసి అయన అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, కోడిరెక్క రాధిక, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్, ఎస్‌సి ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడ్గుల శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దైద దేవయ్య, బోలెంపల్లి రవి, ఎల్లయ్య, మట్టయ్య, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఔదార్యం

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



: ములుగు జిల్లా కేంద్రంలో రిపబ్లిక్ డే రోజున ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బోడ అంజిత్ కుమార్, ల్యాడే విజయ్‌లు మృతి చెందగా విషయం తెలుసుకున్న మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆదివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 వేలు, 50 కిలోల బియ్యం చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఇంచర్ల ఎర్రిగట్టమ్మ వద్ద గుడిసె వేసుకొని నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన కాసబోయిన సాయిరాం, ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బండారి రమేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఆమె వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యంతో పాటు రూ. 2 వేలు ఆర్థిక సహాయం అందించారు.

# ఎత్తు బంగారంపై నిబంధనలు ఎత్తివేయాలి

## ప్రముఖ సామాజిక వేత్త డా. సుతారి సతీష్

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : మేడారం జాతరలో శ్రీ సమ్మక్క సారలమ్మ లకు భక్తులు సమర్పించే ఎత్తు బంగారం (బెల్లం) నిబం ధనలు ఎత్తివేయాలని ప్రముఖ సామాజిక వేత్త డా. సుతారి సతీష్ తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర శ్రీ సమ్మక్క సారల మ్మ జాతరలో అత్యంత ప్రధా నమైనది ఎత్తు బంగారం అని, ఎదుం ు కోళ్ల సమర్పణ, బంగారం సమర్పించకుండా ఏ భక్తుడు కూడా మేడారం జాతర పూర్తిచేసుకోలేడని ఆయన అన్నారు. అలాంటిది బెల్లం ఎక్కదారి పట్టకుండా కొను ౧ నుండి ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్, ఇంటి చిరునామా తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులు ఆదేశించడం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. ఇలాంటి నిబంధనలతో భక్తులను జాతరకు దూరం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. భక్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వారి జీవితాలలో ఆటంకం కలిగించడమే అని, ప్రజలకు ఎలాంటి సమస్య ఉత్పన్నమైన ఎక్సైజ్ అధికారులు బాధ్యత వహిస్తారా అని ఆయన ప్రశ్నించారు. పనికిమాలిన ఆదేశాలు నిలిపివేసి, నిజంగా పక్కదారి పట్టె బెల్లం పై అట్టి వ్యక్తులపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలే గాని, సాధారణ భక్తులకు ఇబ్బంది కలిగించవద్దని సతీష్ తెలిపారు.



# మృతుడి కుటుంబానికి గ్రామస్థుల అండ

## కుటుంబానికి రూ.21,500 లు అందజేత

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం చక్రవర్తి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ఆనందపూర్ గ్రామంలో గ్రామస్థులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య సమ్మయ్య గత పది రోజుల క్రితం మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక చేయూతనందించాలనే లక్ష్యంతో గ్రామస్తులు అంతా ఏకమయ్యారు. ప్రతి ఒక్కరు ఎవరికీ తోచినంతా వారు ఆర్థిక విరాళం అందించగా మొత్తం రూ. 21,500 లు జమయ్యాయి. ఈ మొత్తాన్ని మృతుడు సమ్మయ్య కుమారుడు సిద్దుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాణ్యతలేని డ్రైనేజి

**..ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న రంగయ్యగూడెం గ్రామ ప్రజలు**

**..డ్రైనేజి నిర్మాణం ఆపివేసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు**

*పెన్‌పహాడ్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:*
కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాణ్యతలేని డ్రైనేజి నిర్మాణం చేపడుతున్నారని, ఈ నిర్మాణాన్ని సంబందిత అధికారులు నిలిపివేసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మండ పరిధిలోని రంగయ్యగూడెంకు చెందిన గ్రామస్తులు కోరుతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇరుగు లింగయ్య ఇంటివద్ద నుండి వాగు వరకు సుమారు 250 కిలోమీటర్ల మేర ఈజీఎస్ నిధుల నుండి 5లక్షల రూపాయలు కేటాయించి డ్రైనేజి నిర్మాణం నిబంధనలకు విరుద్దంగా కేవలం కంకర పౌడర్, సిమెంట్ కలిపి నాణ్యత లేకుండా కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టాడని ,ఏళ్లపాటు ఉండాల్సిన నిర్మాణాన్ని నాణ్యతలేకుండా చేపడుతున్నారని, అలాంటి నిర్మాణాలను ఆపి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు,సంబందిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డ్రైనేజి నిర్మాణం ఆపివేయాలి: ఇరుగు నాగయ్యగ్రామంలోని ఎస్సీ కాలనీలో చేపట్టిన డ్రైనేజి నిర్మాణం నాణ్యత లేకుండా కేవలం కంకర పొడి ,సిమెంటు కలిపి వేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలు ఉండాల్సిన ఈ నిర్మాణం నాణ్యతతో చేపట్టాలి.దీనిపై కలెక్టరుకు, సంబందిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగి ంది. నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి.నిర్మాణాన్ని ఆపివేస్తాం: పిఆర్ ఏఈ గోపిదీనిపై పిఆర్ ఏఈ గోపి నాయక్‌ను వివరణ కోరగా, మండలంలోని రంగ య్య గూడెం ఎస్సీ కాలనీలో చేపట్టిన డ్రైనేజి నిర్మాణంలో నాణ్యతలేదని తన దృష్టికి రావడంతో నిర్మాణ పనులు ఆపివేయడం జరిగిందని పిఆర్ ఏఈ గోపి తెలిపారు.



## చికిత్స కోసం రూ. 2లక్షల అర్ధిక సహాయం

*నిడమనూరు, ఫిప్రబవరి 04, ప్రభాతవార్త:*
ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన నేలపట్ల ఏడుకొండల్‌కు నాయిబ్రాహ్మణ సేవా సంఘం, లిటిల్ సోల్జర్స్ అధ్వర్యంలో రూ. 2 లక్షల అర్థిక సహాయాన్ని అదివారం అయన కుటుంబ సభ్యులకు అందజేశారు. నిడమనూరు మండల కేంద్రానికి చెందిన అయన హాస్పటల్‌లో చికిత్స నిమిత్తం అర్థిక సహాయం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు మండల అధ్యక్షులు వెంపటి పుల్లయ్య, కార్యదర్శి అంజయ్య, వెంపటి శ్రీను, కార్యవర్గ సభ్యులు ప్రతాప్, సతీష్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, శేఖర్, కోటేశ్వర్లు, లక్ష్మణ్, కృష్ణ, నరసింహ్మ తదితరులు ఉన్నారు.



## పట్టభద్రులు తప్పకుండా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

*రాజాపేట ప్రభాతవార్త:*



ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటు హక్కు దరఖాస్తుల స్వీకరణ రేపు ఫిబ్రవరి 6వ తేదీన ముగియనుందని, అర్హులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన రాజాపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజాపేట మండలంలోని పట్టభద్రులు ఎవరైతే 2020 నవంబర్ 1 నాటిఇకి డిగ్రీ పూర్తి చేసిన వారు త్వరగా తమకు అందుబాటులో ఉన్న ఆన్లైన్ సెంటర్‌లో లేదా మొబైల్ ద్వారా ఎమ్మెల్సీ ఓటుకు దరఖాసుతన చేసుకోగలరని కోరారు. అంతేకాకుండా తంలో ఓటు వేసిన వారు కూడా తప్పకుండా మళ్లీ ఓటర్ నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని, కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు కూడా ఓటరు నమోదు చేయించుకోవాలని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న బీఆర్ఎస్ యువజన నాయకులు, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన నిర్వహించి ఓటు నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బీఆర్ఎస్ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన నాయకులు కటకం స్వామి, మోత్కుపల్లి నవీన్, రెడ్డబోయిన రాజు, మండల బీఆర్ఎస్ యువజన నాయకులు మంత్రాల సుమన్, దేవనపల్లి గణేష్, చిగుళ్ల గణేష్, తుమ్మ ప్రశాంత్, కలకుంట్ల క్రాంతి, కలకుంట్ల భాను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

*రాజాపేట ప్రభాతవార్త:*
రాజాపేట మండల కేంద్రంలోని మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రత పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వ్రత పూజలను నిర్వహించారు. ఆలయం మర్యాదలతో సత్కారం చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఎంపీపీ బాలమణి యాదగిరి డాక్టర్ జ్ఞానేందర్, సోమయ్య, ు జగదాంబ, స్వప్న, రితిక, ప్రణవి తదితరులు పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వ్రత పూజలు జరుపుకున్న అభినవగిరి కృష్ణవేణి పుణ్య దంపతులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని హైమావతి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు, అలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అంజయ్య, రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, బ్రహ్మచారి, నరేందర్, ఐలయ్య, వెంకట్ రెడ్డి, రమేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. 130 మంది పూర్వ విద్యార్థులు ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొర్న నరేష్, గోపాల్దాస్ స్వామి, మరాఠి నవీన్, మోకాళ్ళ వెంకటేష్, జక్కుల ఆదినారాయణ, ఎనగందుల అనిల్, పందుల నరేష్, పద్మ, సుమలత, స్వర్ణలత, సౌజన్య, సరిత, లక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో జాలను గుర్తింపు తెచ్చిన మధుసూదన రెడ్డి

*రాజాపేట ప్రభాతవార్త:*



పదవి విరమణ చేసిన గ్రామపంచాయతీ పాలకమండలిని ఆదివారం జాల గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు సబ్బండ జాతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాన్ని సర్పంచ్ మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో జిల్లా, రాష్ట్ర స్థాయికి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా గ్రామ పెద్దలంతా కలిసి తనకు అవకాశం ఇచ్చి ఇంత గొప్ప అవకాశం కల్పించినందుకు ప్రజలకు అందుబాటులో ఉంచినందుకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వార్డు సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, ఉంద్రా సింగ్, వెంకటయ్య, సుశీల, బాలా చారి, ఆంజనేయులు, వివిధ పార్టీ అధ్యక్షులు కొన్యాల నరసింహారెడ్డి, కొల్లూరి శ్రావణన, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, రమేష్, చెవిటి జాన్ తదితరులు పాల్గొని, అభినందించారు.

## ఘనంగా సూర్యసహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*
స్థానిక శ్రీగోదాభూనీళ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సందర్బంగా సూర్యసహస్రనామ అర్చనలు, స్తోత్రపారాయణములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మహిళ మృతి

*పెన్‌పహాడ్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:*
ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మహిళ మృతి చెందిన ఘటన మండల పరి ధిలోని సింగారెడ్డిపాలెం గ్రా మంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఆదివారం ఎఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వీరబోయిన ధనమ్మ(29) తన ఇంట్లో దండెం తీగపై ఆరవేసిన బట్టలు తీస్తుండగా, తీగకు విద్యుత్ సరఫరా కావడంతో చేతికి షార్ట్ సర్క్యూట్ జరిగి ధనమ్మ అక్కడిక్కడే మృతి చెందింది.



మృతురాలి భర్త గంగయ్య గొర్రెలను మేపే క్రమంలో ఊరు విడిచి ఇతర ప్రాంతాల్లోకి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ విషాదం చోటు చేసుకుంది. మృతురాలికి భర్త,ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వీరు అనాథలుగా మారడంతో అప్పటివరకు పిల్లలతో గడిపిన ధనమ్మ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.పిల్లల రోధన గ్రామస్తులను కంటతడిపెట్టించాయి. మృతురాలి భర్త గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై వెంకటరత్నం తెలిపారు.

## మామిడి లక్ష్మమ్మ మృతిపట్ల సంతాపం

*పెన్‌పహాడ్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:*
మండల పరిధిలోని అనతారం గ్రామానికి చెందిన నవ తెలంగాణ



సికింద్రాబాద్ యాడ్స్ ఇన్చార్జ్ మామిడి శ్రీనివాస్ తల్లి మామిడి లక్ష్మమ్మ శనివారం మద్యాహ్నం అనారోగ్యంతో మృతిచెందగా, ఆదివారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ఆమె భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపినవారిలో వివిద పార్టీల నాయకులు మామిడి పరంధాములు, మామిడి వెంకటయ్య, మామిడి శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రగతి వార్షికోత్సవాలు

*మోతె,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:*
మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యానిలయంలో ఆదివారం ఘనంగా ప్రగతి వార్షికోత్సవాలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ జానిమియా జన్మదినంను పురస్కరించుకుని ప్రతి ఏటా పాఠశాలలో ఘనంగా ప్రగతి వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల డీన్ మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. గత 31 సంవత్సరాలలో పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరారని, ఆజాద్ కోచింగ్ ద్వారా ప్రతి సంవత్సరం గురుకుల,ఏకలవ్య, నవోదయలో 200మందికి పైగా విద్యార్థులు సీట్లు సంపాదిస్తున్నారని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, ఎంఈవో గోపాల్‌రావు, సర్పంచ్ యల్లయ్య, డైరెక్టర్ సయ్యద్‌మియా,పేరెంట్స్ మెంబర్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పశువుల అంగట్లో అంత దోపిడీ

**-నియమ నిబంధనాలకు తూట్లు**
**-సంబంధిత అధికారుల కను సైగలో అమ్మకాలు కొనుగోలు**



ప్రభాతవార్త, ఎల్కతుర్తి: ఎల్కతుర్తి మండల కేంద్రంలో గత 15 సంవత్సరాల నుండి పశువుల సంత వేలం పాట పాడి సదరు వ్యక్తుల వద్ద నుండి రూ.10 నుండి 15 లక్షల వరకు గ్రామపంచాయతీకి అదాయము సమకురేది. రాను రాను నేడు పశువుల సంత దివాలా తియ్యగా పాట పాడిన వారిది అడిందే అటా పాడిందే పాట, పాటలో గెలుపొందిన వారు డబ్బును చెల్లించక ఆ యొక్క డబ్బు విడుతల వారీగా గ్రామపంచాయతీ కట్టి అభివృద్ధి కోసం వాడుతుంటారు. పశువుల సంత సంవత్సరం ఒకసారి మార్చి, ఏప్రిల్ మాసంలో ముందు డిడి రూపంలో గ్రామపంచాయతీ చెల్లించి, వేలం పాటలో పాల్గొంటారు. కానీ గ్రామ పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ రాజ్ డిపిఆర్ఓ ఆదేశాలను అనుసరిస్తూ నడుసుకోవాలి, కానీ పశువుల వేలం పాడింది ఒకరు కాగా పశువుల సంతలో వేరే వాళ్ళు వసూళ్లు చేస్తూ గొర్రె, మేకకు రూ.100 తీసుకోవాలని నిబం ధనాలు ఉండగా, కానీ సదర్ వ్యక్తులు ఒక్క గొర్రెకు రూ.200, రూ.250 వరకు కమిషన్లు తిసుకొనగా కొనే వారు అమ్మే వారు లబో దిబో అని వారి వద్ద నుండి అందినకాడికి దోసుకుంట్టున్నారని వారు తెలిపారు. అంగట్లో పశువులకు నీటి సౌకర్యముతో పాటు సంతకు వచ్చినవారికి టెంటు, మంచి నీటి సౌకర్యంతో పాటు మొద లైనవి కల్పించాలని డిమాండ్ గ్రామపంచాయతీ టెండర్ ప్రక్రియలో ఉండాగ వాటిని సదరు వ్యక్తులు లెక్కచేయకుండా విచ్చలవిడిగా వ్యాపా రం చేస్తూ అమ్మకం దారులు, కొనుగోలు దారులు దగ్గర నుండి అందిన కాడికి దోచు కుంటూ ఉండగా పంచాయతీ అధికారులు డిపిఆర్ఓ, జిల్లా అధికారులు చూసి చూడ నట్టుగా వదలడంపై ప్రజలు మండి పడుతున్నారు. స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు పశువుల సంతను సందర్శించి, నియామ నిబంధనాలను పాటించని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పార్కింగ్ లేదాయె... రోడ్డు వారగా నిలుపుడాయె...!

**-వాహనదారుల అవస్థలు**
**-వ్యాపారులకు హెచ్చరికలు**
**-మరి తోపుడు బండ్ల మాటేమిటి?**



పరకాల-ప్రభాతవార్త: పరకా లలో ప్రధాన కూడళ్ల ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలు లేవు.దాంతో వాహనదారులు రోడ్డు ప్రక్కన వాహనాలు నిలుపుతున్నారు.ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పురపాలక సంఘం తమ దుకాణాల ముందు ఉన్న రేకుల షుడ్లు,పందిర్లను తొలగించుకోవాలని వ్యాపా రులకు హెచ్చరికలు చేయడం గమనార్హం. ఇదితా ఉంటే పరకాల- హన్మకొండ- హుజు రాబాద్- అంబాల రహదారులో రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారుల పాలిట ఆటంకంగా మారిపోయారు.ఆ వ్యాపారుల వద్దకు వచ్చే వారు రోడ్డు వారగా వాహనాలు నిలుపాల్సిన దుస్థితి నెలకొంది.దుకాణాల ముంతు అక్రమంగా పెట్టుకుంటున్న తోపుడు బండ్లను వాహనదారులు ఆయా వ్యాపారుల వద్దకు వెళ్లే అవకాశం ఉంటుంది.అయినా దీనిని పరిగణలోకి తీసుకొకుండా ఏకంగా వ్యాపారులే రోడ్డు ప్రమాదాలకు కారకులు అవుతున్నట్లుగా పురపాలక సంఘం కమిషనర్ హెచ్చరికలు చేయడంతో వ్యాపారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. పుండు ఒకచోట ఉంటే మందు వేరే చోట రాసినట్లు అన్న చందంగా కమిషనర్ హెచ్చరికలు పలు వురు వ్యాపారులుపై విధంగా విమర్శి స్తున్నారు.

**పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి...!**

పరకాల పురపాలక సంఘం పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని వాహనదారులు డిమండ్ చేస్తున్నారు. ఒకవైపు పోలిసులు రోడ్డు పక్క నిలిపిన వాహానాల ఫోటోలు తీసి చలానులు పంపి స్తున్నారు. వహానల తనిఖీల పేరుతో గంటల తరబడి అడ్డుకుంటు న్నారు.ముందుగా అసలు సమ స్యకు పరిష్కారం ఎక్కడా అని సరి దిద్దా ల్సిన అవసరం ఎంతయినా ఉందని పలువురు చెబుతున్నారు.

# సర్పంచ్‌ల రక్తాన్ని గత ప్రభుత్వం పీల్చుకతింది

**-గత ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయలేదు**
**-కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు సర్పంచ్‌లు అండగా నిలిచారు**
**-సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**



మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌ల రక్తాన్ని పీల్చుకతిని వారి శ్రమను దోపిడి చేశారని మహబూ బాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌ల ఐదేళ్ల పదవికాలం ముగిసినందున నియోజకవర్గంలోని ఆయా గ్రామాల 28మంది సర్పంచ్‌లను జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలసి ఆదివారం శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హంగుఅర్భాటాలతో నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ఆ గ్రామాలకు కనీస నిధులు కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. సర్పంచ్‌ల తమ సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో సర్పంచ్‌లు అండగా నిలిచి పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేశారని వారికి పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వాటన్నింటిని లెక్క చేయకుండా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెవడానికి ఆహర్ని శలు కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా నియోజక వర్గంలోనా గెలుపులో కీలకపాత్ర పోషించి పార్టీని విజయతీరాలకు చేర్చారని అన్నారు. ఇప్పుడు గ్రామాల్లో మీరు పదవి విరమణ చేసినప్పటికీ మీ సేవాలు గ్రామా లకు అవసరం ఉన్నాయని అన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలతో మమేకమైన నాయకున్ని మీ సూచన మేరకే సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం జరుగు తుందన్నారు. జిల్లాలో 90శాతం సర్పంచ్‌ల సీట్లను కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకోవాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాల పరిపాలనలో ఎలాంటి గుర్తింపు లేకున్నా ఈ సత్కారంతోనైనా వారికి ఒక గుర్తింపు లభిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, చుక్కల ఉదయ్‌చందర్, మిట్టకంటి రాంరెడ్డి, వెన్నం లక్ష్మారెడ్డి, పోతురాజు, అల్లం నాగేశ్వ ర్‌రావు, దస్రునాయక్, సురేందర్‌గౌడ్, ప్రభాక ర్‌గౌడ్, ఘనపురం అంజయ్య, సత్యపాల్‌రెడ్డి, విజయలక్ష్మి, సత్యమనోరమ, ఆయా గ్రామాల సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

చిల్పూర్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకటయ్య గౌడ్ ఆదివారం మరణించారు. ఈవిషయం తెలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంకటయ్యగౌడ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ ఆనుభూతిని తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన వెన్నంటి ఉన్న వెంకటయ్య మరణం తీరని బాధను కలిగించిందని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మామిడాల లింగారెడ్డి, ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఇల్లందుల హరిబాబు, జగం యాదగిరి, మాలోతు రమేష్‌నాయక్, శ్యాంకుమార్‌రెడ్డి, పార్ట కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నేతకు సన్మానం



మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ హామిలైన ఆరు గ్యారెంటి పథకాలను ప్రజలకు వివరించడంలో ప్రతిభ చూపినందున ఇటీవల హైద్రాబాద్‌లో టిపిసిసి ఇంచార్జ్ దిపాదాస్ మున్షి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి చరణ్‌కుమార్‌ను ఆదివారం పార్టీ కార్యాలయంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించి పార్టీ గెలుపుకై కృషిచేశాడని కొనియాడారు. పార్టీలో చురుకుగా పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, జిల్లా అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎమ్మెల్యే పరామర్శ



కురవి,ఫిబ్రవరి4,ప్రభాతవార్త మండ లంలోని రేకుల తండాలో ఇటీవల రోడ్డు ప్రమాధానికి గురై గాయపడ్డ బానోత్ ప్రతాప్ నాయక్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ పరా మర్శి ంచారు. అధైర్య పడొద్దని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎస్ఆర్ఎస్ కాలువ బ్రిడ్జి పనులు, రాచంద్రాపురం నుండి తిర్లాపురం ధార్‌రోడ్డు, ఇతర రోడ్ల మీద చర్చించి వచ్చే బడ్జెట్‌లో మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు లాలనాయక్, సీనియర్ నాయకులు లింగ్యనాయక్, నారాయణరాజేందర్‌కుమార్, కృష్ణరావు, బాలనాయక్, అంజయ్య, అవిర మోహన్‌రావు, వీరభద్రం, శ్రీనివాస్, తండావాసులు తదితరులు ఉన్నారు.

## సీడీపీఓ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 17వ ర్యాంకు

**బానోతు అనూష ను అభినందించిన ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి మధూసూదన్**



ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సిడిపిఓ ఫలి తాల్లో ములుగు మండలం పత్తిపల్లి గ్రామానికి చెందిన బానోతు అనూష (హాల్ టికెట్ నెం.2131400786) రాష్ట్ర స్థాయిలో 17 వ ర్యాంకు సాధించి ఉద్యోగం పొందింది. 10 వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ పత్తిపల్లి పాఠశాలలో విద్యను అభ్యసించిన అనూష ఉపాధ్యా యుల ప్రోత్సాహంతో లక్ష్యం సాధించారు. ఈ సందర్భంగా ఆమె గురువు స్టేట్ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధూసూదన్ ప్రత్యేకంగా అభి నందించారు.



# సర్పంచుల పవర్ కట్, పవర్‌లోకి స్పెషల్ ఆఫీసర్లు

**-గ్రామ సచివాలయలకు కోత్త స్పెషల్ ఆఫీసర్**

**-పెండింగ్ బిల్లులు రాక తలలు పట్టుకుంటున్న సర్పంచులు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలంలోని సర్పంచుల పదవి కాలము ముగిసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి మొదటి వారం నుండి కొత్త స్పెషల్ ఆఫీసర్‌లు బాధ్యత తీసుకోగ గ్రామపంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్‌ల సమక్షంలో పనులు చెయ్యాలి. ఇంతకుముందు చేసిన సర్పంచులు ప్రభుత్వం చేపట్టిన పనులు డంపింగ్ యాడ్, మరుగుదొడ్డు, స్మశాన వాటికలు, తెలంగాణ క్రీడా మైదానాలు, (టీకేఎం) రైతు వేదికలు, ఈజిఎస్, మిషన్ భగీరధ, అయా గ్రామాలలో చేపట్టిన పనులలో పోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపట్టి నప్పటికీ చేసిన పనులకు బిల్లులు చెల్లించకగ్రామాల్లో ఉన్న సర్పంచులు తలలు పట్టు కుంటు న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లకు బిల్లు చేయక నూతనం ఏర్పడ్డ ప్రభుత్వం బిల్లులు చేయక ఎస్‌టీఒ ఆఫీస్‌ల చుట్టూ గ్రామ పంచా యతీల చుట్టూ తిరుగుతూ చెప్పులు అరిగిన ఫలితం లేక పోయిందని, జనవరి 31న వారి



యొక్క పదవి కాలం ముగిసింది. వారి స్థానంలో స్పెషల్ ఆఫీసర్‌లుగా ఎంపీడీఓ, ఎంపీఓ, తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, ఏఈలు, డిఈ, జిల్లా అధికారులు, ఏవోలు, ఎడ్యుకేషన్ ఆఫీసర్‌లు, మొదలగు వారు గెజిటెడ్ హోదా కలిగిన వారికి స్పెషల్ ఆఫీసర్లుగా గ్రామ సచివాల యాలకు స్పెషల్ ఆఫీసర్లుగా గెజిటెడ్ హోదా కలిగిన వారిని ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెయ్యగా మండల ంలో 19 గ్రామ పంచాయతీలకు రావాల్సి న మొత్తం దాదాపు రూ.5కోట్ల వరకు రావాల్సి ఉన్నా యని అనానరు. ఎంబి రికార్డ్ కానివి అయినవి అంచ నాల ప్రకారం 19 గ్రామ పంచాయ తీలకు సర్పం చులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి గ్రామపంచాయతీకి ఈజీఎస్ జిపి నిధులతో పాటు దాదాపు రూ.26లక్షలు, దామెరకు రూ.20 లక్షలు, చింతల పల్లి మొత్తం పెండింగ్‌లో ఉన్నవి రూ.18లక్షలు, బావూపేట్ రూ.18లక్షలు, ఇందిరా నగర్ 13 లక్షలు, జగన్నాధ్ పూర్ దాదా పుగా రూ.10లక్షల, శాంతినగర్ ఈజీఎస్ జిపి ఎమ్మెల్యే నిధులు కలుపుకొని దాదాపు రూ.13 లక్షల అంచనా, ఆరేపల్లి ఈజీఎస్ జిపి కలుపుకొని రూ.7లక్షలు, వల్బాపూర్ సిసి రోడ్ నిర్మాణం పైపులైన్ కలుపుకొని రూ.13 లక్షలు, కోతుల నడుమ ఈజీఎస్ జిపి రూ.30లక్షలు, జిలుగుల రూ.3లక్షలు, సూరారం ఈజిఎస్ జిపి కాంపౌండ్ జనరల్ పందు స్మశాన వాటిక కలుపు కొని రూ.15లక్షలు, పెంచికలపేట్ ఈజీఎస్ జిపి బిల్డింగ్ ఇతర పనులు చేసినవి రూ.20 నుంచి 23 లక్షల వరకు, గోపాల్‌పూర్ రూ.2లక్షలు, కేశపూర్ ఈజీఎస్ రైతు వేదిక తెలంగాణ క్రీడా మైదానం వైకుంఠధామం మొదలు కలుపుకొని రూ.20లక్షల వరకు అంచనా వేయగా ఇవి రావాల్సి ఉండగా ఇతర పనులు చేసినప్పటికీ రెండేళ్లు అయిన ఇప్పటివరకు డబ్బులు రాలేదని, కొన్ని ఇంకుడు గుంతల బిల్లులు కూడా రాలేక ఎంబి రికార్డ్ చెయ్యక ఇబ్బందులు పాలు ఐనా మని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనరల్ ఫండ్ ఈజీఎస్ జిపికి సంబంధించిన అమౌంట్‌ను ఇప్పియ్యగలరని వారు ప్రతిక ముఖంగా తెలియజేస్తున్నారు.

# జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-సుబేదారి:

యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండ టిఎన్జీవోఎస్ భవన్‌లో జరిగిన జాతీయ పురస్కారాల ప్రధానోస్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ రంగాలలో సేవలందించి ప్రతిభ కనబరిచిన వ్యక్తులను సన్మానించి వారికి జాతీయ పురష్కారాలను అందించారు. అంతకముందు యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పురస్కారాలు అందించడం మన సంప్రదాయాన్ని తెలియజేస్తుందని, పురస్కారాలు అందించడం ఆ రంగంలో కృషి చేసిన వారికి గుర్తింపు లభించడంతో పాటు ముందు తరాలవారికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాంటిది యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఏర్పాటు చేసి అద్భుతంగా నిర్వహిస్తున్న యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ



మరియు సభ్యులకు పత్ర్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య వెల్ఫేర్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ కార్యదర్శి బాణాల రాజు చారి, పాలోజు భాస్కర చార్యులు, పోలోజు రాజ్‌కుమార్, వంగాల శాంతి కృష్ణ ఆచార్య, పొడిశెట్టి విష్ణువర్ధన్, రంగిశెట్టి రమేష్, సుబ్బారెడ్డి, కన్నె రాజు, సంగ శ్రీధర్‌పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:

హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలపై మహిళా కాంగ్రెస్ ఆద్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు హాజరయ్యారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్దన్నపేట, పర్కాల, భూపాలపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్‌డివిజన్ అధ్యక్షులు జిల్లా మహిళా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెష్ పార్టీ అధ్యక్షులు నాయిని రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు, అహర్నిశులు కష్టపడి పనిచే యాలని, నియోజక వర్గాలలో బలాలు, బలహీ నతలను అంచనా వేసుకొని రాభోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు



సాధించే విధంగా నాయ కులు కృషి చేయాలని, బిఆర్ఎస్, బిజెపి ఎతు గడలు తిప్పి కొట్టి ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గ చూపేలా నాయ కులు కార్య కర్తలు కృషి చేయా లన్నారు. ఈ కార్య క్రమంలో వరంగల్ పార్ల మెంట్ పరిధిలోని 7 నియోజకవర్గ మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు ఎవ్వరూ మనోవేదన పడకండి

**ప్రజా సమస్యలపై సమిష్టిగా పోరాడుదాం**

**మీ సంక్షేమమే నా జీవిత లక్ష్యం**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 23వ డివిజన్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పునాదిలాంటి వారని, ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత తనదని, బిఆర్ఎస్‌కు కార్యకర్తలు పట్టు కొమ్మలని, కార్యకర్తలు ఎవరూ కూడా మనోవేదన చెంద కుండా, ఓడిపోయామనే దిగులు చెందకుండా ధైర్యంగా ముం దుకు నడవా లన్నారు. పార్టీని నమ్ము కున్న కార్య కర్తలకు ఎల్లవేళలా ప్రతి



నిమిషం అందు బాటులో ఉంటామన్నారు. అంతేకాకుండా ఏ చిన్న ఆపద వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, ఉద్యమ నేత నీలంరాజ్ కిశోర్, మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, డైరెక్టర్ యెలుగం రవిరాజ్, కర్నాకంటి కుమార్, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు భహుమతులు అందజేత

నడికూడ, ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి పరకాల ఏసిపి కిషోర్‌కుమార్ ముఖ్య అతిదిగా హాజర య్యారు. ఆయన చేతుల మీదుగా విజేతలకు షీల్ట్‌లు భహుకరించారు. ఇందులో భాగంగా మొదటి భహుమతి 20 వేల నగదు వంగపల్లి టీం పాడి వాసుదేవ రెడ్డికి, రెండవ భహుమతి 10 వేల నగదు గూడూరు టీం దూదిపాల విజయ పాల్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి, పరకాల ఎస్సై శివక్రిష్ణ, నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెదర్ గౌడ్, పరకాల మండల అద్యక్షుడు కట్కూరి దేవెందర్‌రెడ్డి, నాయకులు పర్నెం మల్లారెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, టోర్నమెంట్ ఆర్గనైజర్ బొల్లారం అనిల్‌కుమార్, శనిగరపు మహిపాల్, శంకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విన్నర్లకు భహుమతులు అందజేత

నడికూడ, ప్రభాతవార్త:



నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఎన్‌కేపి స్ట్రైకర్స్ వారి ఆ్వద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన వారికి మొదటి భహుమతిగా 20116 రూ.ట్రోఫి పొందిన పరకాల జట్టు ఈగల్ వారియర్స్‌కు, ద్వితీయ భహుమతి 10226 రూ. నర్సక్కపల్లి విరాట్11 జట్టుకు పరకాల ఎస్సై రవిందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్ గౌడ్, పరకాల మండల అద్యక్షుడు కట్కూరి దేవెందర్ రెడ్డి, పరకాల కౌన్సిలర్ జయమ్మ, నాయకులు పర్నెం మల్లారెడ్డి, నర్సక్కపల్లి గ్రామ కమిటి అద్యక్షుడు కుమారస్వామి గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులర్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ అయ్యేవిధంగా ప్రభుత్వంపైన ఒత్తిడి చేయాలని చెప్పి ఆదివారం నాడు టీఎస్‌యుటీఎఫ్ కార్యాలయంలో టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తాను ప్రభుత్వంపైన ఒత్తిడి తేవడానికి ప్రయత్నం చేస్తానని, శాసనమండలిలో మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, నాయకులు ఆర్ద్రీప్ర సాద్, జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్, డాక్టర్ ప్రభాకర్ తది తరులు పాల్గొన్నారు.




## విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*



ఈనెల 11, 12తేదీలలో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహసభలను జయప్రదం చేయాలని జనగామ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల విజయవంతంకోసం జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు, ఈసందర్భంగా కరపత్రాలు, వాల్‌పోస్టర్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలస్థాయి బాధ్యులు మహాసభల విజయవంతంకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని లక్ష్మయ్య కోరారు.

## అర్చక సామ్రాట్ అవార్డుకు ఎంపికైన నందిగామ పుల్లయ్యశర్మ

*రఘునాథపల్లి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*



గత 20సంవత్సరాలుగా మండలకేంద్రంలోని స్టేషన్ ఆవల గల శివాలయంలో అర్చకులు నందిగామ పుల్లయ్య శర్మ అందిస్తున్న సేవలకు గాను సర్ సివి రామన్ అకాడమి, రుద్రాక్ష సేవా సంస్థ వారు నందిగామ పుల్లయ్యశర్మను అర్చక సామ్రాట్ అవార్డుకు ఎంపికచేయడం జరిగింది. ఆదివారం తిరుమల తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలోగల శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఆడిటోరియంలో నందిగామ పుల్లయ్య శర్మ అర్చక సామ్రాట్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు రావడంపట్ల మండలకేంద్రంలోని పలువురు ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలియచేశారు.

## పేరిణి నాట్యంలో ఉత్తమ ప్రశంసాపత్రం అందకున్న మాచర్ల దీక్షిత

*జనగామ కల్చరల్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*

జనగామ పట్టణానికి చెందిన మాచర్ల దీక్షిత షిరిడి పేరిణి నాట్యంలో ఉత్తమ ప్రశంసాపత్రం అందుకుంది. దీక్షిత శ్రీచంద్రకళ అకాడమీ తరుపున సంతోష్ మాస్టర్ ఆధ్వర్యంలో షిరిడి లోని శ్రీ షిరిడిసాయి సంస్థాన్, శ్రీ చంద్రకళ నిలయం ఆధ్వర్యంలో ఆదివారం రోజు సాయి నిత్యహారతి నాట్యంలో పేరిని నాట్యంలో ఉత్తమ ప్రదర్శన నిర్వహించినందుకు గాను జనగామ పట్టణంలోని ఏకశిల పబ్లిక్‌స్కూల్‌లో నాల్గవ తరగతి చదువుతున్న మాచర్ల హరిణి-కిరణ్ దంపతుల కుమార్తె మార్చ దీక్షిత ఉత్తమ ప్రదర్శనకు గాను ప్రశంసాపత్రం అందుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పలువురు దీక్షితను అభినందించారు.



## గ్రామ పాలకవర్గానికి యూత్‌సభ్యుల సన్మానం

*తరిగొప్పుల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*



మండలపరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ వీరేందర్, ఉపసర్పంచ్ అరుణ ను పాలకవర్గ పదవీకాలం ముగిసిన సందర్బంగా యూత్ సభ్యులు అందరు కలిసి ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, వార్డుసభ్యులు రాజు, యాదగిరి, శ్రీను, రమేష్, నవ్య, లావణ్య, జనమ్మ, యూత్ వైస్ ప్రెసిడెంట్, జొన్నగోని రవీందర్, జనరల్ సెక్రటరీ మంచినీళ్ల రాజకుమార్, కోఆర్డినేటర్ బండరాజు, సభ్యులు మంచినీళ్ల హరిప్రసాద్, అక్తర్, తరుణ్, రాజుగౌడ్, గోరంతల రాజేంద్రప్రసాద్, గ్రామస్తులు ఐలయ్య, పాల్గొన్నారు.

## అండర్ రైల్వేజోన్ పరిధిలో రెండురోజులు నీటిసరఫరా బంద్

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

లోయర్ మానేరు డ్యాం(ఎల్ఎండి) కరీంనగర్ పంప్‌హౌస్ నిర్వహణ మరమ్మతులు కొనసాగుతున్న దృష్ట్యా ఎల్ఎండి నుంచి ధర్మసాగర్ 60ఎంఎల్‌డి రిజర్వాయర్‌కు వచ్చే రా వాటర్ సరఫరా నిలుపుదల చేయడం కారణంగా వరంగల్ అండర్ రైల్వేజోన్ ప్రారంతంలో ఈనెల 5, 6తేదీలలో రెండురోజులపాటు నీటిసరఫరా ఉండదని బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ఆదివార ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా బల్దియా అండర్ రైల్వేజోన్ పరిధిలోని కరీమాబాద్, శివనగర్, రంగసాయిపేట, శంభునిపేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లికుంట, శాకరాశికుంట, ఎస్ఆర్ఆర్ తోట, ఏకశిలానగర్, కాశీకుంట, ఖిలావరంగల్, ధూపకుంట, వసంతపురం, స్తంభంపల్లి, నక్కలపల్లి, లక్ష్మీపురం, బట్టుపల్లి, కడిపికొండ ప్రాంతాలలో నీటిసరఫరా బంద్ కావడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ఎస్ఈ విజ్ఞప్తిచేశారు.

## పెద్దమ్మగుడిలో భక్తుల సందడి

పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి గుడిలో భక్తులు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో పోటెత్తింది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి హైదరాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, గౌతంపూర్, సుజాతనగర్, మణుగూరు, భద్రాచలం, బూర్గంపాడు, చంద్రుగొండ, సత్తుపల్లి నుంచి పక్కల జిల్లాల నుంచిభక్తులు పాలొనగని అన్నప్రాసన్నలు, వాహనపూజలు, తలనీలాలు అమ్మవారికి చీరెలు, ఒడిబియ్యం, బోనాలు సమర్పించారు. ఆలయ ఈవో రజినికుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, చింతా నాగరాజు, బండి చిన వెంకటేశ్వర్లు, గంధం వెంగళరావు, మాలోత్ సువాలి పాల్గొన్నారు.

## 7న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

### కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ః

స్దానిక ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద గల టీటీడీసీ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి విశ్వకర్మ అని పిలవబడే కొత్త పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సదస్సు ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం సాంప్రదాయ అసంఘటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారు చేయువారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యంగా వినియోగించుకోవడమని ఆయన అన్నారు. వృతి కళాకారులు, హస్తకళాకారులు సంపన్న సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, మరింత అభివృద్ధి చేయటం, వాటిపై అవగాహన పెంపోందేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహన సదస్సులో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొంటారని, కమ్మరులు, స్వర్ణకారులు కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు మొదలైన వృత్తులలో నిమగ్నమై వున్న సాంప్రదాయ చేతివృత్తులవారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సత్తుపల్లి జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ డివిజన్ అధ్యక్షుడిగా శ్రీను

*సత్తుపల్లి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:*

సత్తుపల్లి ఫారెస్టు డివిజన్‌లో ఫారెస్టు అధికారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ డివిజన్ స్థాయి కమిటీకి ఈ దిగువ తెలిపిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అ ధ్యక్షుడిగా బి. శ్రీను డిఆర్ఓ (తల్లాడ), ఉపాధ్యక్షుడిగా ఎం. భరత్ కుమార్ ఎఫ్‌బివో (పెరికికుంట), జనరల్ సెక్రటరీ ఎల్. రాంబాబు ఎఫ్‌బిఓ (లోకారం), ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. కృష్ణమూర్తి ఎఫ్ఎస్ఓ (భవన పాలెం) , జాయింట్ సెక్రటరీ వి. సాంబయ్య ఎఫ్‌బిఓ (తురకలగూడెం), ట్రజరర్ ఎండి. అజీం అలీ ఎఫ్‌బిఓ (కల్లూరు) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి, సాంబు వరంగల్, మురళీ కృష్ణ ఇల్లందు విష్ణువర్ధన్ మహబూబాబాదన, విక్రమ్ కుమార్ మహబూబాబాద్, సతీష్ పాల్వంచ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

## తెలంగాణ పంచాయితీ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడిగా చల్లా వీరయ్య

*తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

తెలంగాణ పంచాయితీ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడిగా చల్లా వీరయ్య ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగిగా పనిచేస్తున్న వీరయ్యను వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాలకు చెందిన నాల్గవ తరగతి ఉద్యోగులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధికారిగా వ్యవహరించిన జిల్లా అధ్యక్షుడు ఎండి. పాషా, ప్రధాన కార్యదర్శి దుబ్బాకుల కాషయ్య వెల్లడించారు. వీరయ్య నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమం కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కల్లూరు యూనిట్ పరిధిలోని సభ్యులందరు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల హర్షం వెల్లిబుస్తూ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఈ సందర్బంగా మహిళా అధ్యక్షరాలిగా పి. శైలజ, గౌరవ అధ్యక్షుడిగా ఎస్‌కె. దస్తగిరి, మహిళా కార్యదర్శిగా కృష్ణవేణి, ఎస్‌కె. లాల్‌సాహెబ్, సిలార్ సాహెబ్, వై. శ్రీనివాసరావు, ఎం. లక్ష్మి, భుక్యా ప్రవీణ్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం...

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడుగా వీరయ్య ఎంపిక కావడం పట్ల తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాస్, దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మారెళ్ళ దేవేందర్, షేక్ దస్తగిర్ సన్మానించారు. డివిజన్ పరిధిలో వీరయ్యను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సండ్ర నువ్వు చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్దమేనా..?

### - కాంగ్రెస్ నాయకులు

*తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

నియోజకవర్గ వ్యాప్తంగా తాను తీసుకొచ్చిన పనులను స్థానిక శాసనసభ్యురాలు నిలిపివేశారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వ్యాఖ్యానించటాన్ని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అన్నెం కోటారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను, వడ్డే రామారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, రావుల గోపిగౌడ్, వెంకట మైబు, మాజీ ఎంపిటిసి తాళ్ళజోసెఫ్ మాట్లాడుతూ గ్రామాల్లో గత ప్రభుత్వాల హయాంలో సింగరేణి నిధులతో పిడమర్తి నియోజకవర్గ ఇంఛార్జిగా రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేస్తే ఎమ్మెల్యేగా ఎన్నికైన సండ్ర ఆ పనులు చేయించకుండా తనకు అనుకూలంగా ఉన్న సర్పంచ్‌లతో కాంట్రాక్టర్లతో పనులు చేయించారని, దెయ్యాలకు వేదాలు వల్లించినట్లు ఆయన చేసిన పనులను నియోజకవర్గ ప్రజలు మరిచిపోలేదని గురువింద సామేతగా ఎమ్మెల్యేగా రాగమయి గెలిచి రెండు నెలలు పూర్తి కాకముందే అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే కలిసి పనులు అడ్డుకుంటున్నారని విమర్శలు చేయడం సండ్ర అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. సండ్ర హయాంలో ఉన్న అధికారులే నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్నారనే అప్పుడే వారిపై విమర్శలు చేయడం తగదని అన్నారు. తల్లాడ మేజర్ పంచాయితీలో రూ. 10 కోట్లతో చేపట్టిన పనులపై బహిరంగ విచారణకు సిద్దమేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేపై బహిరంగ ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై చర్యకు తాము సిద్దంగా ఉన్నామని, మీరు కూడా చర్చకు సిద్దమేనా అని నాయకులు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ మల్లిఖార్జునరావు, బాలాజీ నాయక్, కటికి కిరణ్‌కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయండి

నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ఫిబ్రవరి 16వ జరుగు గ్రామీణ బందును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు.ఆదివారం నర్సంపేటలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు బుర్రి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్మిక కర్షక మండల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలంలో అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాలా తీసిందన్నారు.ప్రజల సంపద అంబానీ,అధాని వంటి కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెట్టిందన్నారు.దేశానికి తిండి పెట్టే రైతాంగం పై అనేక భారాలు మోపిందన్నారు.ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆహార వస్తువులపై జిఎస్టి విధించి నిత్యావసర ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపిందని విమర్శించారు.ధరలను తగ్గిస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ 10 సంవత్సరాల కాలంలో 256శాతం ధరలు పెంచాడని అన్నారు.దేశవ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న ప్రజాకార్మిక వ్యతిరేక మతోన్మాద విధనాలను ప్రజలకు వివరించేందుకు ఇంటింటికి కరపత్రాన్ని పంపిణీ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు .రైతాంగానికి,కార్మిక వర్గానికి, వ్యవసాయ కార్మికులకు బిజెపి ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, కట్కూరి శ్రీనివాస రెడ్డి, పెండ్యాల సారయ్య, రుద్రారపు లక్ష్మి, కత్తి చిన్న కట్టయ్య, గట్ల నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రహమత్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం చెన్నారావుపేట అధ్యక్షుడిగా ఎస్.డి.రహమత్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎల్ సంతోష్ తెలిపారు.ఆదివారం చెన్నారావుపేట మంగల పరిషత్ కార్యాలయంలో జరిగిన నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సమితి నూతన కమిటీని ఎన్నికల అధికారులు ఎర్ర శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట సమితి పరిధిలోని నెక్కొండ, దుగ్గొండి, చెన్నారావుపేట మండలాలో ప్రభుత్వ పాఠశాలలో మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చెన్నారావుపేట సమితి అధ్యక్షునిగా ఎస్డి రహీమత్, అసోసియేట్ అధ్యక్షులుగా వీర్య, ఉపాధ్యక్షులుగా శంకర్, ప్రధాన కార్యదర్శిగా చరణ్ కృష్ణ, కోశాధికారి నీల, సహాయ కార్యదర్శిగా అనిల్ కుమార్, కో అప్షన్ సభ్యులుగా ఆర్ శంకరయ్య, ఏం.మంజుల, మహిళా విభాగం సమితి అధ్యక్షురాలుగా పి స్వర్ణలత, మహిళ ప్రధాన కార్యదర్శిగా బి శైలజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా హడక్ కమిటీ కార్యదర్శి బోలేషావలి,నర్సంపేట సమితి అధ్యక్షులు ఏ కుమారస్వామి, కార్యదర్శి వనజ, పూర్ణచందర్ వెంకన్న, చంద్రకళ పాల్గొన్నారు.ఈ సమావేశంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభను జయప్రదం చేయండి

నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా సిపిఐ(ఎంఎల్) పిసిసి, సిపిఐ(ఎంఎల్) ఇన్సియోటివ్ రెవల్యూషనరీ పార్టీలు విప్లవోధ్యమమే ఏకైక ఎంజెడాగా ఐక్యం అవుతున్నాయని దేశవ్యాప్తంగా ఒకే అదిపెద్ద విప్లవ పార్టీగా ఏర్పడుతున్నాయని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పసూనూటి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డూరి రాజు నర్సంపేట పట్టణంలో షాపు టూ షాపు ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 3, 4, 5 తేదీలలో మూడు విప్లవ పార్టీలు జాతీయ మహా సభను జయప్రదం చేయాలని ఈ సభకు 50వేల మందితో భారీ ర్యాలీ బహిరంగ సభను నిర్వహించడం జరగుతుందని అన్నారు.దేశ ప్రధాని మోదీ నియంత్రత్వంతో పాలన సాగిస్తున్నాడు అని కేవలం రాముడు పేరుతో రాముడి జపంతో మాత్రమే పాలన సాగిస్తు దేశాన్ని వెనక్కి తీసుకెళ్తు అంబాని,అధానిలకు అప్పగిస్తున్నాడని అన్నారు.ప్రజలు మతోన్మ పార్టీలకు గోరి కడుతూ విప్లవ పార్టీ వైపు నిలువలన్నారు. ఐఎఫ్టియు జిల్లా నాయకుడు బానోతు జవహర్‌లాల్, నర్సంపేట డివిజన్ నాయకుడు అడ్డూరి మనోహర్, రాజేందర్, బాలరాజు, పి.మోహన్, అల్లం నారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నర్సంపేట,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి అని వంగూరు రాములు అన్నారు.నర్సంపేట పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘంలో రుద్రారపు పైడయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు రాష్ట్ర కోశాధికారి భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు మాట్లాడుతూ దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలాగా పనిచేస్తూ కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులలో లోల కోట్ల రుణాలు తీసుకున్నటువంటి విజయ్ మాల్యా నీరో మోడీ లలిత్ మోడీ ఇలా అనేకమంది 12లక్షల కోట్ల బ్యాంక్ రుణాలను కరోనా కాలంలో మాఫీ చేస్తూ వారికి ఊరటను ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి కార్మిక వ్యవసాయ కార్మికులకు రైతులకు మొండి చెయ్యి చూపించడన్నారు.అనంతరం నర్సంపేట పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు రుద్రారపు పైడయ్యాని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతగిరి రవి, పట్టణ ఉపాధ్యక్షుడు ఓదెల చంద్రయ్య, దేవాన్ల రాంబాబు, కానుగంటి రాజన్న, సహాయ కార్యదర్శి అడుప వేణుగోపాల్, కోశాధికారి కందికొండ రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ గ్రాడ్యూయేట్స్ ఓటును నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020లో డిగ్రీ పూర్తి అయిన వారు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. చివరి తేది ఫిబ్రవరి 6వ తేది వరకు ఉందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసిలు మోర్తాల రాజు, కొల్లూరి విజయ మోహన్‌రావు, నాయకులు గుండెకారి రంగరావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సింగతి కార్తిక్, కక్కెర్ల ప్రమోద్, వల్లె రమేష్ పాల్గొన్నారు.

## అవిశ్వాసం పెట్టిన వారికి శోకాజు నోటీసులు ఎందుకు ఇవ్వలేదు

**-దార్ల రమాదేవి**

నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాలను, పార్టీ ఆదేశాలను ఖాతరు చేయకుండా మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్‌కు ఎందుకు షోకాజు నోటీసులు ఇవ్వలేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ దార్ల రమాదేవి అన్నారు. పట్టణ అద్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఇచ్చిన షోకాజు నోటీసుకు బదులు ఇస్తూ ఆమె మాట్లాడారు. తాము పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉన్నామని మిగతా 14మంది కౌన్సిలర్లు జనవరి 2న ఎమ్మెల్యేకు చెప్పకుండా అవిశ్వాస తార్మాణానికి కలెక్టర్‌కు అందజేశారన్నారు. అప్పుడు పార్టీ క్రమశిక్షణ చర్యలు గుర్తుకు రాలేదా అని విమర్శించారు. ఏ తప్పు చేయని నాకు శోకాజు నోటీసు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సమయంలో నేను నా ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొన్నానని కొంత మంది కావాలని వ్యక్తిగత స్వార్ధ్యం కోసం పార్టీని అబాసు పాలు చేస్తున్నారని అన్నారు. ఎవరు పార్టీకి ద్రోహం చేస్తున్నారో పార్టీ హైకమాండ్ ఆలోచన చేయాలని కోరారు. తాము పార్టీకి కట్టుబడి అవిశ్వసం వీగిపోవాలనే ఉద్దేశంతో చైర్మన్ గుంటి రజిని పదవి పోకుండా కాపాడమన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



చెన్నారావుపేట నెం 1 కాలనీలో టిఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు సాధు నరసింగరావు సోదరుడు సాధు చిరంజీవి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కంది కృష్ణ చైతన్య రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని ఇచ్చి మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్మెట సాంబయ్య, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు బారేపాక నవీన్, జంగిలి పాణి, అనుముల మల్లయ్య, మందుల సాగర్, ఆకులపెల్లి సుదర్శన్, సింగిరెడ్డి అనిల్, అలవాల ప్రశాంత్, జంగిలి సతీష్, జంగిలి పవన్, జంగిలి కేశవ్ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఖానాపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

తమతో పాటు చిన్ననాటి నుండి విద్యను అభ్యసించిన మిత్రుడు అనారోగ్యంతో మృతిచెందడంతో 10వ తరగతి మిత్రులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 50000 నగదు, క్వింటా బియ్యం అందించారు. వివరాల్లోకి వెళ్లే మంగళవారిపేట గ్రామం కొడ్తిమాట్ తండాలో నివసించే బానోతు రాందాస్(38) జనవరి 14న అనారోగ్యంతో మరణించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న 10వ తరగతి 2001 బ్యాచ్ విద్యార్థులు అందరు కలిసి మృతుని కుటుంబానికి పిల్లల చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. గ్రామ పెద్దలు గుగులోతు సుమన్, భూక్య సోమన్న, గుగులోతు రమేష్, మిత్రులు విజయ్, రామకృష్ణ, అశోక్, మొగిళి, శివకృష్ణ, బొంద్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జండా పార్టీ

భూపాలపల్లి, ఫిబ్రవరి04, ప్రభాతవార్త

దేశంలో ఎన్ని పార్టీలు ఉన్నా పేదల పక్షాన పోరాడేది ఎర్ర జండా పార్టీ అని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని సుభాస్‌కాలనీ శాఖ సమావేశం కొరిమి సుగుణ ఆద్వర్యంలో నిర్వహించారు. ముందుగా శాఖ సమావేశం సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన సీపీఐ జండాను ఎగురవేసి రాజ్‌కుమార్ సమావేశంను ప్రారంభించారు. సుభాస్‌కాలనీలో గతంలో సింగరేణి ఏర్పడి కార్మికులు ఇబ్బందులు పడుతుంటే ప్లాట్స్ పెట్టించి కాలనీ ఏర్పాటు చేసిన ఘనత సీపీఐ పార్టీదే అన్నారు. కాలనీలో రోడ్లు, మంచినీరు, డ్రేనేజీ ఏర్పాటు చేసి అనేక సమస్యలకు పరిష్కారం చూపటం జరిగిందన్నారు. ఇప్పుడున్న బూర్జువా పార్టీలు డబ్బుల కోసమే రాజకీయం చేస్తున్నారని, గెలుపు ఓటములు సహజంగా తీసుకొని ప్రజల



పక్షాన సీపీఐ పార్టీ పోరాడుతుందని అన్నారు. అనేక మంది నిలువ నీడలేని పేదలకు వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర తమ పార్టీకి దక్కుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన శాఖ సభ్యులు పార్టీ బలోపేతం కృషి చేయాలని, అదే విధంగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్, కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, నూకల చంద్రమౌళి, సుధాకర్, తాల్ల పోశం, పొనగంటి లావణ్య, ఆరబోయిన వెంకటేష్, పీక రవి, గోలి లావణ్య, పుప్పాల వనిత, సంధ్య, అజయ్, వినయ్, రేవతి, మమత తదితరులు పాల్గోన్నారు.

## ఆత్మీయత సేవా సోసైటీకి అవార్డు ప్రధానం

భూపాలపల్లి, ఫిబ్రవరి04, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి పట్టణంకు చెందిన ఆత్మీయత సేవా సోసైటీకి జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ మంచిర్యాలకు చెందిన వారు ఉత్తమ అవార్డును ప్రధానం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా వివిధ రకాల సేవా కార్యక్రమాలను గుర్తించిన సోసైటి ఉత్తమ అవార్డును బయ్యాన మహేందర్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయత సేవా సోసైటి ప్రధాన కార్యదర్శి మాటూరి క్రాంతికుమార్, సభ్యులు శివదర్శనం, కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

## గెలిచినా సర్టిఫికెట్ ఇవ్వని సింగరేణి యాజమాన్యం

భూపాలపల్లి, ఫిబ్రవరి04, ప్రభాతవార్త

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి నెలరోజులు గడచినా ఇప్పటి వరకు యాజమాన్యం గుర్తింపు సంఘం లెటర్ ఇవ్వకపోవటం సరైందికాదని భూపాలపల్లి ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీ జి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జి సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని కోమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల నియామకం కోసం అన్‌ఫిట్ అయిన వారికి మెడికల్ విటీసి కొరకు సుమారు 4 మాసాలు గడచినా నియామక పత్రాలు ఇవ్వకపోవటం సరైందికాదన్నారు. ఈ విషయంలో ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికి సింగరేణి యాజమాన్యం స్పందించటం లేదన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఏడాది కావస్తున్నా సింగరేణి యాజమాన్యం అధికారిక ఉత్తర్వుల కాపీని ఇవ్వలేదన్నారు. సింగరేణిలో మళ్లి రాజకీయ జోక్యం పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు నూకల చంద్రమౌళి, తాళ్ల పోశం, సతీష్, రాము, బివిఎన్ రావు తదితరులు పాల్గోన్నారు.

## రిటైర్డ్ కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందజేయాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి04, ప్రభాతవార్త

సింగరేణిలో రిటైర్డ్ కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని సింగరేణి రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి శాఖ అద్యక్షులు గుండేటి సమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి ఆసుపత్రి సూపరెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి విశ్రాంత కార్మికులకు సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలని, సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డు నుండి 40 శాతం రికవరిని ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గీట్ల రాజిరెడ్డి, వైస్ ప్రసిడెంట్ బొట్ల స్వామి, కార్యదర్శి కొండపాక సాంబయ్య, జాయింట్ సెక్రటరీ ఆసాడపు రంగయ్య, కోశాధికారి తోట రాజయ్య, గాజర్ల కోంరయ్య, సముద్రారెడ్డి, నలువల రాజయ్య, భీమయ్య, జనార్ధన్‌రెడ్డి, ముస్కే రమేష్ తదితరులు పాల్గోన్నారు.



## క్యాంపులోనే కండువా మార్చిన కౌన్సిలర్.!

- కాంగ్రెస్ వీడి.. మళ్లీ సొంతగూటిక చేరిక
- ముందే చెప్పిన వార్త
- గులాబీ కండువా కప్పిన మాజీ ఎమ్మెల్యే

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీని వీడి.. కాంగ్రెస్‌లో చేరిన ఆ కౌన్సిలర్ తిరిగి బీఆర్ఎస్ చేపట్టిన క్యాంపుకు తరలివెళ్లి క్యాంపులోనే కండువా మార్చేశారు. నాలుగు రోజుల వ్యవధిలోనే సొంతగూటి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే.. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని ఆరుగురు కౌన్సిలర్లు, ఇద్దరు మునిసిపల్ కోఆప్షన్ మెంబర్లు గత నాలుగు రోజుల కిందట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ సమక్షమంలో కండువా కప్పుకొని కాంగ్రెస్‌లో చేరారు. వీరిలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ కూడా ఉన్నారు. అయితే, ఆయన పార్టీ మారడమే తరువాయి మళ్లీ ప్లేట్ ఫిరాయించి బీఆర్ఎస్ చేపట్టిన క్యాంపుకు తరలివెళ్లారు. ఆదివారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆయనకు మళ్లీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనతికాలంలోనే ఆ కౌన్సిలర్ జెండాలు మార్చడం పట్ల పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, కౌన్సిలర్లు మేకల రజిత, బానోతు రజిత, నూనె రాజు, జక్కం రవికుమార్ తదితరులు ఉన్నారు.

## గుంజేడు ముసలమ్మతల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కొత్తగూడ మండలం గుంజేడులోని ముసలమ్మ తల్లిని దర్శించుకున్న పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి. అన్వర్, పాషా, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవుల కొరకు కాదు.. ప్రజాసేవ కొరకే వచ్చాను

- బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా వెంకటేశ్వర్‌రావు

మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షునిగా యలమంచల వెంకటేశ్వర్‌రావు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో వేదమంత్రోచ్ఛరణల నడుమ పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పదవుల కోసం పార్టీలోకి రాలేదని ప్రజాసేవే తన లక్ష్యం అని అన్నారు. నాపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి అప్పగించినందున పార్టీకోసం ఆహర్నిశలు కృషిచేసి వారి నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. నా ఎన్నికకు సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే రాష్ట్రం మరింత అప్పుల్లో కూరకపోనుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి నుండి అత్యధిక స్థానాలు గెలుపొందేలా ప్రతి ఒక్క బిజెపి నాయకుడు, కార్యకర్త కృషిచేయాలన్నారు. ఆనాడు వరంగల్ పార్లమెంట్ గెలిచిన చరిత్ర బిజెపిదే అని ఇప్పుడు మా దృష్టి అంతా మహబూబాబాద్ పార్లమెంట్ గెలుపుపై ఉందని అందుకు తగ్గట్టుగా పనిచేస్తామన్నారు. దేశంలో గతంలో 302సీట్లు రాగా ఈసారి 350కి పైగా సీట్టు గెలువబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్, బిజెపికి మద్యే పోటీ నెలకొందని బిఆర్ఎస్ కనుమరుగైందని అన్నారు. దేశంలో నరేంద్రమోడి ఇచ్చిన హామిలన్ని నెరవేర్చారని అదేవిధంగా ఇవ్వని హామిలను కూడా దేశ ప్రజలకు అమలు చేశాడని కొనియాడారు. అయితే బిజెపి దేశంలో ముచ్చటగా మూడవసారి నరేద్రమోడిని ప్రధానమంత్రిని చేసి జెండా ఎగురవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో 9రాష్ట్రాలో బిజెపిదే హవా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి బూత్‌లెవల్ సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థుల గెలుపుకొరకు రాష్ట్రంలో త్వరలో భద్రాచలం నుండి భూపాలపల్లి వరకు బస్సు యాత్ర చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో రాజవర్ధన్‌రెడ్డి, గాదె రాంబాబు, యాప సీతయ్య, శశివర్ధన్‌రెడ్డి, శ్రీమాన్, సురేందర్, యశ్వంత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి4,(ప్రభాతవార్త

సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సేవాలాల్‌సేన జాతీయ కోర్‌కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్ననాయక్‌లు అన్నారు. ఆదివారం మార్వాడిసత్రంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని 18మండల కేంద్రాలలో సేవాలాల్ జయంతి సందర్భంగా భోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలన్నారు. నియోజ



వర్గానికి రూ.20లక్షల చొప్పున నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి లకావత్ పద్మబాయి, జిల్లా అధ్యక్షురాలు భూక్య స్రవంతి మోహన్‌నాయక్, పూజాబాయి, వినోద్‌నాయక్, నారాయణ సింగ్, రాంబాబునాయక్, సురేష్‌నాయక్, రెడ్యానాయక్, దిలీప్‌నాయక్, ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## పట్టభద్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,ఫిబ్రవరి4,(ప్రభాతవార్త



డిగ్రీ పూర్తిచేసిన వారందరు ఎమ్మెల్సీ ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన వారు నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. పాస్‌ఫోటో, ఆధార్‌కార్డు, ఓటర్‌ఐడి, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్‌లను గెజిటెడ్ అటెస్టేడ్ చేయించి ఆఫీసులో ఇవ్వాలన్నారు. గతంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్న వారు కూడా నూతనంగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్.ఐ శరత్, డిటి రాజు తదితరులు ఉన్నారు.

## మార్చి3న ఎల్‌హెచ్‌పిఎస్ సన్మాన సభ

మహబూబాబాద్ న్యూస్‌సెంటర్,ఫిబ్రవరి4,(ప్రభాతవార్త



మార్చి 3వ తేదీన ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో గెలుపొందిన ఎమ్మెల్యేలకు సన్మాన సభ నిర్వహించడం జరుగుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం రమేష్‌నాయక్ మాట్లాడుతూ జిల్లా నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యేలు, మంత్రులను ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ సభకు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి అనసూయ/సీతక్క, కొండా సురేఖలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సంఘం నాయకులు, పార్టీ నాయకులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి జాటోతు వెంకన్ననాయక్, కేలోతు మల్సూర్‌నాయక్, భూక్య శంకర్, సాయికుమార్ నాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కండువా కప్పుకున్న ఎన్‌డికి చెందిన మాజి ఉపసర్పంచ్

గార్ల, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త:

మండల పరిధి మద్దివంచ పంచాయితీకి చెందిన మాజి ఉపసర్పంచ్ న్యూడెమక్రసి నాయకులు లావుడ్య భీముడు నాయక్ సిపిఐ పార్టీలోకి చేరి కండువా కప్పుకున్నారు. ఆదివారం మండలపార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో భీముడునాయక్ పార్టీలోకి చేరగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి పార్టీసభ్యత్వం అందజేసి జిల్లా కౌన్సిల్ పక్షాన స్వాగతం పలుకుతు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా భీముడునాయక్ మాట్లాడుతు ఎన్‌డిపార్టీకి రాజీనామా చేసి సిపిఐ పార్టీ విధివిధానాలు నచ్చి పార్టీలోకి చేరానని పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి రాగం రమేష్, దూపాటి జనార్దన్, బట్టు వీరన్న, కట్టెబోయిన భిక్షమయ్య, గుగులోత్ భీమ్లా, ఇల్లుటూరి వెంకన్న, సక్రు, పిచ్చయ్య, దాదెమియా, తదితరులున్నారు.



## ఎల్‌హెచ్‌పిఎస్ కార్‌యూనియన్ అధ్యక్షునిగా శంకర్‌నాయక్

మహబూబాబాద్ న్యూస్‌సెంటర్,ఫిబ్రవరి4,(ప్రభాతవార్త



ఎల్‌హెచ్‌పిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్‌యూనియన్ అధ్యక్షునిగా భూక్య శంకర్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి ఇచ్చినందున నమ్మకంతో పనిచేస్తానన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకన్ననాయక్, పట్టణ అధ్యక్షుడు మల్సూర్‌నాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎఫ్ లక్ష్మి-54 కంపెనీ విత్తనాలు

**-ఎకరానికి 35నుండి 45క్వింటాల దిగుబడి**

**-నల్లిపురుగు, బొబ్బను తట్టుకునే శక్తి ఉంది**

మహబూబాబాద్,ఫిబ్రవరి4,(ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటిలోని శ్రీలక్ష్మిగణేష్ సీడ్స్ ప్రొప్రైటర్ చిందిరాల జ్ఞానేశ్వర్ వద్ద తీసుకున్న ద్యూఫ్లోరా వారి హైబ్రిడ్ మిరప లక్షి-54 తేజ రకం మిర్చి పంట ఈ యేడాది అధిక దిగుబడి సాధించిందని మండలంలోని అనంతారం గ్రామ రైతు బి.మల్సూర్, ఖమ్మం జిల్లా కొణిజెర్ల గ్రామానికి చెందిన ప్రభాకర్‌లు తెలిపారు. ఆదివారం సదరు కంపెనీ ప్రతినిధులు ఆయా గ్రామాల రైతుల మిర్చి తోట వద్దకు రైతులతో కలిసి వెళ్లి పంటను పరిశీలించారు. ఈ



సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ సీడ్స్‌కు నల్లిపురుగు, బొబ్బరవ్వంను తట్టుకునే శక్తి ఉందని తెలిపారు. చెట్టు మంచి ఎదుగుదల ఉందని, ఎలాంటి వైరస్‌నైనా తట్టుకునే శక్తి ఉందని అన్నారు. ఇది కాపు దగ్గరదగ్గర గుత్తులుగా చెట్టు నిండా కాస్తుందని ఈ కాపు అధిక బరువు ఉంటుందని, రంగు కూడా బాగుంటుందని అన్నారు. ఎదుగుదలలో తేమను ఎండకు తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. అనంతరం రైతులు మల్సూర్, ప్రభాకర్‌లు మాట్లాడుతూ మహబూబాబాద్ శ్రీలక్ష్మిగణేష్ సీడ్స్ వారు చెప్పిన మాటలు నమ్మి సీడ్స్ తీసుకోవడం జరిగిందని ఆదేవిధంగా విత్తనం కూడా మంచి ఎదుగుదలతో మంచి కాపు వచ్చిందని చుట్టుపక్క రైతులు మాతోట వద్దకు వచ్చి చూసి అభినందిస్తున్నారన్నారు. ఎకరానికి 35నుండి 40క్వింటాల పంట దిగుబడి వస్తుందని వారు తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏ రైతు అయినా విత్తనాలు తీసుకునే ముందు ఒక్కసారి ఆలోచించి ఇలాంటి కంపెనీ విత్తనాలు తీసుకోవాలని తోటి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమకు సీడ్స్ విక్రయించిన శ్రీలక్ష్మిగణేష్ సీడ్స్ ప్రొప్రైటర్ చిందిరాల జ్ఞానేశ్వర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండల మహిళ కాంగ్రెస్ సెక్రటరీగా సరస్వతి

మహబూబాబాద్,ఫిబ్రవరి4,(ప్రభాతవార్త



మహబూబాబాద్ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా లింగోజు సరస్వతిని నియమిస్తూ ఆదివారం జిల్లా మహిళ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు నునావత్ రాధ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం ఆహర్నిశలు కృషిచేశానని తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించి నందున పార్టీకి తన సేవల ను అందిస్తానన్నారు. ఈ పదవి రావడంలో సహకరించిన ఎమ్మెల్యే మురళినాయక్, డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, పోరిక బలరాంనాయక్, తేజావత్ బెల్లయ్యనాయక్, నునావత్ రాధ, సత్యమనోరమ, వెంకట్‌నాయక్‌నాయక్, లింగాల వీరభద్రంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల సౌకర్యం కోసం బెంచీల ఏర్పాటు

పెద్దవంగర,ఫిబ్రవరి4,ప్రభాతవార్త

మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన రావుల కమలమ్మ పెద్ద మనవడు రావుల కరుణాకర్ తన నానమ్మ జ్ఞాపకార్థం రూ.35విలువ చేసే 15బెంచీలను గ్రామంలోని బస్టాండ్ చౌరస్తా, మెయిన్‌రోడ్డు, ప్రాథమిక చికిత్స కేంద్రం, పలుచోట్ల ప్రజలు కూర్చొవడానికని సౌకర్యవంతంగా ఉంటుందని బెంచీలను ఏర్పాటు చేశారు. కరుణాకర్‌ను అభినందించి ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ముక్తార్‌పాషా, రావుల వెంకటసోములు, ఎరుకల



సమ్మయ్య, కన్నె సంతోష్, సతీష్, రావుల సతీష్, శ్రీనాధ్, ముక్కావుల సంతోష్, జిలుకర ప్రసాద్, సోమన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నూతన కురుమ సంఘం అధ్యక్షులుగా ఎగిడి శ్రీశైలం

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు నూతన కురుమ సంఘం అధ్యక్ష ఎన్నికలు ఆదివారం స్థానిక బీరప్ప గుడి ఆవరణంలో కురుమ కులస్తుల సమక్షంలో ఎన్నికల్లో 400 మంది సభ్యులు కాను 260 సభ్యులు ఎన్నికకు హాజరు కాఆ, ఎగ్గిడి శ్రీశైలం, 160, చిన్నం యాదగిరి 100 ఓట్లు పడగా, రెండవాసరి అనుభవం గల వ్యక్తికి ఎగ్గిడి శ్రీశైలంకు కురుమ కులస్తులు మొగ్గుచూపడంతో చిన్నం యాదగిరిపై 60 ఓట్ల మెజార్టితో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు కురుమ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎగ్గిడి ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు చిన్ని ఆనంద్ ప్రధానకార్యదర్శి పత్తి వెంకటేష్, సహాయ కార్యదర్శిలుగా బోడ మహేష్, దయ్యాల సంపత్, కోశాధికారిగా కొన్నే మల్లేష్‌ను తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి



ఆలరాజు, మహేష్, రవి, గౌర బాబు, బండి నాగయ్య, మల్లెల శ్రీకాంత్, ఎగ్గిడి సిద్ధులు, జుకంటి ఉప్పల్య, కంతుల వెంకటేష్, ఎగ్గిడి శ్రీనివాస్, కమ్మంపల్లి శ్రీరాములు, వట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

కళామతల్లి ముద్దుబిడ్డలు కళని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలు కళతప్పి పోకూడదని భావించి, అందరూ ఒకథాటి పైకి వచ్చి వివిధ మండలాల నుండి జిల్లాలో ఆర్టిస్ట్ అసోసియేషన్‌గా ఏర్పడి, ప్రభుత్వ గుర్తంపుని పొంది శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము ప్రకాష్ అధ్యక్షతన, లక్కీ ఫంక్షన్ హాల్ యాదాద్రిలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని, అందులోని సభ్యులందరికీ గుర్తింపు కార్డులు, జ్ఞాపికలు, 50 సంవత్సరాలు వయస్సు కలిగిన, సీనియర్ ఆర్టిస్టులకు ఘన సత్కారం, రాష్ట్ర కమిటీ నుండి వచ్చిన సీనియర్‌లను ఘనంగా సన్మానించి గౌరవించడం, మరీ ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ మందిని ఆర్టిస్టులుగా తీర్చిదిద్దిన మామిడాల కిష్టన్నకి ఈ కార్యక్రమంలో సముచిత స్థాణం కల్పించి భవిష్యత్ కార్యచరణ, కమిటీకి దశ, దిశా నిర్దేశం చేస్తూ తమ యొక్క సలహాలు, సూచనలు ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించడానికి సహకరించిన సహచర కార్యవర్గానికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ, ఈ ఐక్యతను ఇలాగే కొనసాగిస్తూ ముందుకెళ్లాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూపీఏఏ రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీరామ్, మన్నే రాము, సత్యం, జిల్లా కమిటీ నుండి ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీనారాయణ, కోశాధికారి జె.జహంగీర్, అధికార ప్రతినిధి పి.ఆంజనేయులు, ముఖ్య సలహాదారులు టి.వీరాచారి, ఎం.ఐలయ్య, కెఎస్ఎన్ చారి, బి.లక్ష్మణ్, టి.గణేష్, ఎన్.పెద్దిరాజు, తదితర మండలాల నుండి వచ్చిన సీనియర్ ఆర్టిస్టులు, జూనియర్ ఆర్టిస్టలు పాల్గొన్నారు.

## పద్మశాలి చేయూత ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పురపాలక సంఘంలో 8వ వార్డు భరత్‌నగర్‌కు చెందిన గుజ్జ యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆలేరు పద్మశాలి చేయూత సంఘం ఆధ్వరనంయలో కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కుటుంబంను పద్మశాలికి చేయూత సభ్యులు డాక్టర్ మురహరి, శ్రావణ్ కుమార్, శివకుమార్, డాక్టర్ వెంకటేష్, రమేష్, వెంకటేష్, బాలరాజు, సోమరాజు, ఎలగందుల యాదవ్, బాలరాజు, భరత్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి సునీత

గుండాల ప్రభాతవార్త:



సీతారాంపురం గ్రామ మాజీ సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి, ప్రముఖ విలేకరి మలిపెద్ది ప్రభాకర్ రెడ్డిలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రభాకర్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వారి కుటుంబాన్ని సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గడ్డమీది పాండరి, నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్, రమేష్, చలపతిరావు, మొగులాల్, కాశయ్య, కూరెళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా సందే యేసు

చింతపల్లి, ప్రభాతవార్త :

చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశాన్ని జిల్లా, రాష్ట్ర నాయకుల సమక్షంలో ఆదివారం నిర్వహించారు. ఈ కమిటీ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా సందే యేసు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

నర్సింహులపేట,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు చల్ల మధూకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కౌంసల్య దేవిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....కాంగ్రేస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు చేయనున్నారన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామచంద్రునాయక్ నేతృత్వంలో ఈ పథకాలను అర్హులందరికి అమలు చేయడానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

ఇనుగుర్తి,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మండలంలోని లాలు తండాకు చెందిన భూక్య అశోక్ తండ్రి హాము (61)గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు.కాగ స్నేహితుని తండ్రి మృతిచెందటంతో స్నేహితున్ని ఆదుకునేందుకు గాను 10వ తరగతి తోటి స్నేహితులు కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో షేక్ యాకుబ్ వాహెద్,రాకేష్,అనీల్ మిత్ర బృందం పాల్గొన్నారు.

## మైసగంగి ఆలయాన్ని దర్శించుకున్న రాజాపేట ఆర్యవైశ్యులు

రాజాపేట ప్రభాతవార్త:



మైసగంటి ఆలయాన్ని రాజాపేట ఆర్యవైశ్యులు మాజీ ఉపసర్పంచ్, రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం రాజేశ్వర్, బుడమ సత్య నారాయణ, నంగునూరు రాజు, బెజగం శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, పెద్ది సంతోష్ కుమార్, నాల్ల శేఖర్, బెజుగం నాగభ ాషణం, గంగిశెట్టి రాజు, ఉప్పల శ్రీనివాసులు, పుల్లూరు శ్రీని ాసులు, ఉప్పల రమేష్ తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో స్నేహలత ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అర్చకులు ఆశీర్వచనం చేసి సత్కరించారు..

# కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం

**కేసముద్రం, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పని చేస్తున్నదని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ ఆరోపించారు. కేసముద్రం విలేజ్ ఎన్టీఆర్ నగర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి పాలన పదేళ్ళ గడిచినా రైతాంగ, కార్మిక, ప్రజల, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తులను బడా పెట్టుబడి దారుల చేతుల్లోకి చేర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. కార్మికుల పని గంటలను పెంచి వారిని ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కూడా ప్రజలకు మేలు చేసే విధంగా లేదని విమర్శించారు. కార్మిక, రైతు వర్గాల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కైక, ఏను, వీరమ్మ, యాకమ్మ, రంగమ్మ, భద్రమ్మ, విజయ, ద్వాలి, రామక్క, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ హయాంలోనే సర్పంచ్‌లకు మంచి జరిగింది

**కేసముద్రంరూరల్, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రామ సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్‌లకు మంచి జరిగిందని గత బిఆర్ఎస్ పాలనలో తీవ్రంగా నష్టపోయారని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండలంలోని దనసరి గ్రామంలో ఐదేళ్ల పదవి పూర్తి చేసుకున్న ఉపసర్పంచ్ బానోత్ వెంకన్నను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో సర్పంచ్‌లకు చేసిన పనులకు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. అప్పులు చేసి పనులు చేయిస్తే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకుండా వారిని తీవ్రంగా మనోవేదనకు గురిచేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి కష్టాలు ఉండవని పనిచేసే వారికి ప్రభుత్వం సరైన గుర్తింపు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి

## - సిపిఐ ధనుంజయనాయుడు

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త**

బిజెపి కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఫి బ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తెలంగాణ వ్య.కా .సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి ధూళిపాల ధన ంజయ ంనాయుడు కోరారు. ఆదివారం ఆయన నేరేడుచర్ల మున ిపల్ పరిధిలోని నర్సయ్య గూడెం గ్రామంలో సిపిఐ పార్టీ ప్రజాసంఘాల బాధ్యులతో కలిసి సమ్మె విజయవంతం కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను అణిచివేసి అదానీ, అంబానీలాంటి బడా బాబులకు ప్రయోజనం చేకూరుస్తున్నారని, కనీసవేతనం రూ.26 వేలు ఇచ్చుటకు ఇష్టపడటంలేదని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలైనా రైతాంగ, కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేకపోయారన్నారు. నిరుద్యోగం పెరుగుదల, పేదరికం,ఆకలి మొదలైన కీలక అంశాలనుండి ప్రజల దృష్టి మరల్చడానికి చూస్తున్నారని ఈ పరిస్థితుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధా నాలకు మతతత్వ ధోరణులకు నిరసనగా భారత్ బంద్‌లో యావత్ కార్మిక కర్షక, నిరుద్యోగ యువతీ యువకులు, సంఘటిత, అసంఘటితరంగంలో పని చేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయ న కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐకార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, కొమ్మరాజు వెంకట్, సిపిఐ నాయకుడు కొండ అంజయ్య, జి.సైదయ్య, లక్ష్మణ్‌సింగ్ పాల్గొన్నారు.



# నేరేడుచర్ల మున్సిపాల్టీ హస్తగతం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఈనెల 12న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఏర్పాటైన నేరేడుచర్ల మున్సిపాల్టీలో 15 మంది కౌన్సిలర్లకుగాను 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి కౌన్సిలర్ పదవికి, వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయగా 14 మంది కౌన్సిలర్లు గత డిసెంబర్ 13న మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కుదరఖాస్తు చేసు కోగా కలెక్టర్ జనవరి 11న అవిశ్వాస సమావేశం హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేయగా జయబాబు కోర్టును ఆశ్రయించడంతో సమావేశం నిర్వహించలేకపోయారు. తిరిగి కౌన్సిలర్లు మరోసారి జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా జనవరి 23న అవిశ్వాస సమావేశం ఏర్పాటు చే యాలని ఉత్తర్వులు జారీచేయగా హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయడంతో 14మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా ఓ టు వేయడంతో చైర్మన్ జయబాబు పదవిని కోల్పోయారు. దీంతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక నిర్వహించాల్సి ఉండటంతో ఈనెల 12న స్థా నిక మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ కమీషనర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక కానందున మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనున్న






# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కేసముద్రం, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త**



కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి చదివిన విద్యార్థులంతా పాఠశాల వేదికగా ఆదివారం కలుసుకున్నారు. ఈ వేడుకలో పాల్గొన్న హెచ్ఎం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏ విషయంలోనైనా సానుకూల దృక్పథంతో మెదలాలని, అదే వారిని జీవితంలో ఉన్నత స్థానాలకు తీసుకువెళుతుందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు హెచ్ఎంతో సహ తమ గురువులను ఘనంగా సన్మానించి తమ గురు భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అశోక్, శ్రీకాంత్, కుమార్, చక్రధర్, గణేష్, మైబెల్లి, ఖాసీం, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త**



జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. తెలంగాణ నాల్గవతరగతి సూర్యాపేట జిల్లా బాధ్యులు హుజూర్‌నగర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా హుజూర్‌నగర్‌లో వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలాల నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల ఉద్యోగ సంఘం ఓటర్స్‌మీద డివిజన్ అధ్యక్షుడు, కార్యదర్శి సభ్యులతో మీటింగ్ నిర్వహించి హుజూర్‌నగర్ నూతన క్యాలెండర్ మరియు హుజూర్‌నగర్ కొత్త బాడీ ఎన్నికపై చర్చలు జరిపారు. ఈ కార్య క్రమంలో సూర్యాపేటజిల్లా బాడీ అధ్యక్షులు జానకి చిన వెంకటేశ్వర్లు, కార్యదర్శి పి.పులయ్య, హుజూర్‌నగర్ తాలుకా సభ్యులు పాల్గొన్నారు

# తైక్వాండో పోటీలో బెల్ట్‌లు సాధించిన విద్యార్థులు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త**

తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో బాయ్స్ హైస్కూల్‌నందు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ లోఈరోజు తైక్వాండోనేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో హుజూర్‌నగర్‌లో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్న విద్యార్థులు ఎల్లో బెల్ట్, ఎల్లో వన్, గ్రీన్ బెల్ట్‌లు సాధించారు. హుజూర్‌నగర్ పట్టణంలో గత రెండు సంవత్సరాల నుంచి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ట్రెనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించడం జరిగిందని కోచ్ ఇ.అంబేద్కర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అనేది ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారుఉపయోగపడుతుందన్నారు.

# భక్తుల ఆరోగ్యమే లక్ష్యంగా మేడారంలో పారిశుద్ధ్య పనులు..!

**-జాతరలో రోడ్లపై గల చెత్తా చెదారం తొలగించే పనులు**

**-5 సెక్టార్‌లుగా 8 టీంల అధికారులు పనుల పర్యవేక్షణ**

**-ప్లాస్టిక్ నిషేధం పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యమని ప్రచారం**

**-విద్యార్థులు అధికారులు, జీపీ కార్మికులు జాతరలో అవగాహన**

*మేడారం, ప్రభాతవార్త :*



భక్తుల ఆరోగ్యమే లక్ష్యంగా మేడారంలో పారిశుద్ధ్య పనులు చేపిస్తున్నారు. లక్షలాది మంది భక్తులు ఇప్పటికే సందర్శించారని, పారిశుద్ధ్యం లేకుండా కార్మికులతో పనులు సాగుతున్నాయి. జాతర పరిసరాలను ఐదు సెక్టార్‌లుగా చేసి 8 టీంలుగా అధికారులు పనులను పర్య వేక్షిసు న్నారు. డీఎల్‌పీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఈ పనులను రాత్రింపగళ్ళు పని చేస్తున్నారు. మేడారంలో గ్రామపంచాయతీ కార్యాలయం భవనంలో ప్రధాన ఆఫీసుగా ఉంటు న్నారు. రోడ్డు వెంబడి బ్లీచింగ్ చల్లడం, దోమల వ్యాప్తి చెందకుండా నివారణకు ఐకాన్ మందును స్ప్రే చేయించడం, మురికి గుంటలు లేకుండా పూడ్చడం వంటి పనులు చేస్తున్నారు. రోడ్లపై చెత్తాచెదారం ఎత్తించి ట్రాక్టర్‌ల ద్వారా ఊరి బయట పడవేసి కాలబెట్టిస్తున్నారు. ఈ పనులను డీపీవో వెంకయ్య, జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షిస్తున్నారు. ఇదిలా ఉండగా శుభ్రత, పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడాకాన్ని నిషేధించి గుడ్డ సంచులనే వాడాలని పెసా కమిటీ చైర్మన్ కొమరం ప్రభాకర్, డీపీవో వెంకయ్య కలిసి పిలుపునిచ్చారు. వీళ్ళు జాతర పరిసరాల్లో పర్యటిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అధికారులు విద్యార్థుల చేత ర్యాలీలు, అవగాహన సదస్సులు చేస్తున్నారు. జాతరలో ఏర్పాటు చేసిన పలు రకాల దుకాణాల యజమానులు, హోటళ్ళు వినియోగ దారులకు సైతం సామాగ్రిని ఇచ్చే క్రమంలో గుడ్డ సంచులను ఇవ్వాలని సూచన చేస్తున్నారు. ప్లాస్టిక్ బూతాన్ని భవిష్యత్తును భయం కరంగా చేస్తూ పర్యావరణ కలుషితం, వర్షం నీరు భూమిలోకి ఇంకకుండా అడ్డు పడుతుందని అన్నారు. దీంతో ఎన్నో అనా ర్థాలు ఏర్పడి జంతువులతో పాటు మాన వులతో కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఈ విషయాన్ని ఓ యజ్ఞం వలెనే చేస్తేనే నిర్మూలన జరుగుతుందని అన్నారు.

# కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

**-పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో**

*జనగామ టౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నాల్గవరోజైన ఆదివారం డీఐఈవో బైరి శ్రీనివాస్ జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో గురువారం నుంచి మొదటి విడత ఫిబ్రవరి 1నుంచి 5వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 341మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 332మంది విద్యార్థులు హాజరయ్యారు.కాగా 9మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదే విధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 131మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 124మంది విద్యార్థులు హాజరు కాగా, 7గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 286మంది కాగా, 280మంది విద్యార్థులు హాజరు కాగా, 6గురు విద్యార్థులు గైర్హాజ రయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 90మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 86మంది హాజరు కాగా, 4మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్‌తోపాటు డీఈసీ సభ్యులు కె.ఆంజ నేయరాజు నర్మెట లోని టీఎస్‌డబ్ల్యుఆర్‌జెసీ సెంటర్‌తోపాటుగా పాలకుర్తిలోని టీఎస్‌డబ్ల్యు ఆర్‌జెసీ సెంటర్లను వారు సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీ లించారు.

# జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇండ్లు ఇస్తాం

**మొదటి పేజి తరువాయి**



ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ నిత్యం సమాచారాన్ని అందిస్తున్న అర్హులైన జర్న లిస్టులకు ఇండ్ల స్థలాలకు సంబంధించిన భూమిని మరో 10 రోజుల్లో చూపిస్తానని పేర్కొన్నారు. అలాగే వచ్చే జూన్ నెలలో అందుకు అనుగుణంగా ఇండ్ల స్థలాల పట్టాలను అందిస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. గతంలో కేటాయించిన భూమిలో స్థలాల కేటాయింపులో సరైన క్లారిటీ లేకపోవడంతో మెడికల్ కళాశాలకు బదిలీ అయ్యిందని ఆయన పెర్కొన్నారు. ఇండ్ల స్థలాల పట్టాలను అందించడంతో పాలు, ఇండ్ల నిర్మాణం పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, జర్నలిస్టులు కారుపోతుల విజయ్‌కుమార్, కల్వాల ఆనందరావు, పొడేటి అశోక్, కుండో సురేష్, రడం శ్రీనివాస్, వంచ రాజేందర్ రెడ్డి, వడ్లకొండ పవిత్రన్, కోదాటి గోపలకృష్ణ, కందుల శ్రీనివాస్, సామల అనిల్, పిట్టల కుమారస్వామి, దుడ్డె వికాస్, మేరుగు మోహన్, ప్రసాద్ రెడ్డి, పెండెం శివానంద్, శీలం రమేష్, మహాదేవుని జగదీష్, వడ్లకొండ రాజు, బుర్ర వేణు, గట్ల అమర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*ప్రభాతవార్త-సుబేదారి:*

హన్మకొండ 57వ డివిజన్‌లో సిసి రోడ్డు నిర్మాణం మరియు డ్రైన్ నిర్మాణం కోసం 50లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గంలోని మొదటిసారిగా 57వ డివిజనోల్ల జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని, అలగే డివిజనట్ల అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, డివిజన్ అభివృద్ధి ఏకైక లక్ష్యమని, డివిజన్‌ని ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దుతామని తెలియ జేశారు. 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి, మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క పేరు పెట్టాలని మంత్రి సీతక్కకు వినతి

*ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*



ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క అని నామకరణం చేయాలని ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి మంత్రి సీతక్కను కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ విషయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే ములుగు జిల్లా ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఆయన అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరెకంగా పోరాటం చేశామని, ఉద్యమ సమయంలో కేసుల పాలై ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చామని, ఉండటానికి ఇప్పటి వరకు స్వంత ఇల్లు లేదని బిక్షపతి ఆవేదన చెందారు. తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం ను గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని, ములుగు జిల్లాలోని ఉద్యమకారులను కూడా గుర్తించి పదవులు ఇవ్వాలని తెలిపారు. ఆయన వెంట ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు ఉన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీఠ: ప్రభుత్వ విఫ్,ఎమ్మెల్యే

*నర్సింహులపేట,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*



దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని తెలంగాణ ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. ఆదివారం మేడారం వనదేవతలు సమ్మక్క, సారక్కలకు కటుంబ సమే తంగా దర్శించు కుని మెక్కులు చెల్లించు కున్న అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని, ప్రజల సంక్షేమమం కోసం పనిచేసె ప్రభుత్వమే తెలంగాణ ప్రభుత్వం అన్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రైయివేటు కళాశాలలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. సుమారు 200 మంది నిరుద్యోగులు పాల్గొని వివిధ కంపెనీలు చేపట్టిన ఇంటర్వ్యూలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై నిర్వాహకులను అభినందించారు. నిరుద్యోగులకు చేయూతనందించే కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయ మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కొత్తగట్టు శ్రీనివాస్, రేగుల మొగులి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేషన, కోశాధికారి జోడు ఈశ్వర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ జోడు ప్రదీప్‌తో పాట తదితరులు పాల్గొన్నారు.

